teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 186 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 2 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ట్రాన్స్‌కోకు మంజూరైన విద్యుత్ సబ్సిడీ నిధులు

### రూ. 4,791 కోట్ల సబ్సిడీ నిధుల విడుదల




తెలంగాణ బ్యూరో, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాన్స్ కో సంస్థలకు విద్యుత్ సబ్సిడీ నిధులు మంజూరు చేసింది. శుక్రవారం రూ.4791 కోట్ల సబ్సిడీ నిధులను ఆయా సంస్థలకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. 2024 నవంబర్ నుండి 2025 మార్చి వరకు ఐదునెలల కాలానికి చెందిన సబ్సిడీలుగా పేర్కొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ముఖ్యమైన

మిగతా 2 లో

## అమల్లోకి వచ్చిన కొత్త రైల్వే రిజర్వేషన్ నిబంధనలు

న్యూ ఢిల్లీ, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): కొత్త రైలు టికెట్ అడ్వాన్స్ రిజర్వేషన్ బుకింగ్ నిబంధనలు శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చాయి. రైళ్లలో ముందస్తు రిజర్వేషన్ల గడువును 120 రోజుల నుంచి 60 రోజులకు రైల్వే శాఖ

మిగతా 2 లో



## మహిళా స్వయం సహాయక బృందాలకు డ్రోన్‌లు

### ప్రారంభమైన నమో డ్రోన్ దీదీ పథకం

న్యూ ఢిల్లీ, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): సెంట్రల్ సెక్టార్ స్కీమ్ నమో డ్రోన్ దీదీ యొక్క కార్యాచరణ మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. వెయ్యి 261 కోట్ల రూపాయలతో దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద మహిళా స్వయం సహాయక

మిగతా 2 లో

# ఇంటింటికి సమగ్ర సర్వేకు సహకరించాలి

## ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి

### సర్వేలో పాల్గొననున్న 85 వేల మంది ఎన్యూమరేటర్లు

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 6వ తేదీ నుంచి చేపట్టబోయే ఇంటింటికి సమగ్ర సర్వే (సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కులాల సర్వే) కు రాష్ట్ర ప్రజలంతా సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.





తెలంగాణ బ్యూరో, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో రాహుల్ గాంధీ మాట మేరకు ఈ జరుగుతున్న ఈ సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఈ సర్వే రాబోయే కాలంలో అన్ని రకాల పథకాలను లబ్ధిదారులకు అందించేందుకు ఒక మెగా హెల్త్ చెకప్ మాదిరిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఈ సర్వేలో సమాచారం సేకరిస్తున్నవారు, సమాచారం తెలుపుతున్నవారు ప్రతి తెలంగాణ బిడ్డ ఈ సర్వేలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ మేరకు

మిగతా 2 లో



## త్వరలో తెలంగాణకు కొత్త ముఖ్యమంత్రి..!

### బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**త్వరలో తెలంగాణకు కొత్త ముఖ్యమంత్రి వస్తాడని బీజేపీ శాసనసభా పక్షనేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు నెలల నుంచి రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదన్నారు.**

హైదరాబాద్, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): కేరళ వెళ్లినా కూడా రేవంత్ రెడ్డికి ప్రియాంక గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని గుర్తు చేశారు. అక్కడ దూరం నుంచి చూసి వచ్చాడు తప్పా కలువలేదన్నారు. మూసీ ప్రాజెక్టు వ్యయంను మూడు రెట్లు పెంచిన తరువాత అవినీతి ఉందని బైట పడింది. అందుకోసమే ప్రక్షాళన చేపట్టారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏకపక్ష ధోరణిని సీనియర్ మంత్రులు ఒప్పుకోవడం లేదని, జూన్ నుంచి డిసెంబర్ లోపు తెలంగాణలో కొత్త ముఖ్యమంత్రి రావడం ఖాయమన్నారు. తాను రీసెర్చ్ చేస్తేనే మాట్లాడుతానని స్పష్టం చేశారు. మహేశ్వర్ రెడ్డి కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## కేటీఆర్ వ్యాఖ్యలకు ఎంపీ రఘునందన్ రావు కౌంటర్



**అమెరికా వెళ్లి బాత్ రూంలు కడుక్కో అంటూ వ్యాఖ్యలు**

**అధికారం పోగానే పాదయాత్ర గుర్తొచ్చాయంటూ విమర్శలు**

సంగారెడ్డి జిల్లా, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): ప్రస్తుత రాజకీయాలు ఏమాత్రం బాగోలేవని, ఒకానొక దశలో రాజకీయాల నుంచి తప్పుకోవాలని అనుకున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఎంపీ రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. 2024, నవంబర్ 1న సంగారెడ్డిలో రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల నుండి తప్పుకోవాలని ఉందని కేటీఆర్ అన్నారు. మరీ ఆయన రాజకీయాలు మానేస్తానంటే ఎవరూ వద్దన్నారని ప్రశ్నించారు. రాజకీయాలు బంద్ చేసి

మిగతా 2 లో

## సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ సంచలన ప్రకటన

**రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసే విషయంపై ఆలోచిస్తా**

**కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు శాపం**

**ట్విట్టర్‌లో నెటిజన్లతో ఇంటరాక్ట్ ఐన కేటీర్**



హైదరాబాద్, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు. శుక్రవారం ట్విట్టర్‌లో నెటిజన్లతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా వారు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

మిగతా 2 లో



## కాంగ్రెస్ నిజ స్వరూపం బయటపడింది

**ప్రధానమంత్రి నరేంద్రమోడీ విమర్శలు**

**ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వొద్దు**

న్యూ ఢిల్లీ, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): ఎన్నికల హామీల విషయంలో కాంగ్రెస్ నిజ స్వరూపం బయటపడిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ విమర్శించారు. ఆర్థికంగా ఆచరణ సాధ్యం కాని హామీలను ఎన్నికల్లో ఇవ్వొద్దు

మిగతా 2 లో



## ప్రతి జిల్లాకు ఒక మోడల్ మార్కెట్

**మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్పష్టం**

**ప్రతిపాదనలు సిద్ధం చేయుటకు ఆదేశాలు జారీ**

హైదరాబాద్, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): ఆధునిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రయోగాత్మకంగా ప్రతి జిల్లాకు ఒక మోడల్ మార్కెట్ ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు. అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో శుక్రవారం కోఆపరేటీవ్, మార్కెటింగ్

మిగతా 2 లో

## ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పకడ్బందిగా అమలు చేయాలి

### పథకం అమలుపై మంత్రి ధనసరి అనసూయ సమీక్ష



తెలంగాణ బ్యూరో, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రాష్ట్రంలో పకడ్బందిగా అమలు చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ అమలు పై పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క శుక్రవారం సమీక్షా సమావేశం

మిగతా 2 లో






## ఈ యేడాది నుండే గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్స్‌లెన్స్

### రాజ్ భవన్ సెక్రటరీ బుర్రా వెంకటేశం వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్స్‌లెన్స్ కార్యక్రమాన్ని ఈ సంవత్సరం నుంచి ప్రారంభించబోతున్నట్లు రాజ్ భవన్ సెక్రటరీ బుర్రా వెంకటేశం తెలిపారు. తెలంగాణలో వివిధ రంగాల్లో నిష్ణాతులకు ఈ అవార్డు ఇవ్వాలని నిర్ణయించామని ఆయన పేర్కొన్నారు. గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్స్‌లెన్స్ అవార్డులు నాలుగు కేటగిరీల్లో ప్రదానం

మిగతా 2 లో



## బుద్ధవనాన్ని అగ్రస్థానానికి నిలిపేందుకు కృషి

**పర్యాటక డెస్టినేషన్ సెంటర్‌గా తీర్చిదిద్దుతాం**

**వెల్లడి చేసిన మంత్రి జూపల్లి**

02

# ఇంటింటికి సమగ్ర సర్వేకు సహకరించాలి

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం ఆయన తెలంగాణ ప్రజలకు బహిరంగ లేఖను రాశారు.

**85 వేల మంది ఎన్యూమరేటర్లు**

నవంబర్ 6వ తేదీ నుంచి 85 వేల మంది ఎన్యూమరేటర్లు ప్రజల వద్ద నుంచి సమాచారం సేకరించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక అబ్జర్వర్ గా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల పర్యావేక్షణ ఉంటుందన్నారు. ఇంటింటి నుంచి సమగ్ర సమాచారం సేకరించి ఆ డేటాను ఎంట్రీ చేయడంతో పాటు నవంబర్ 30 లోపు ఈ సమాచార సేకరణ పూర్తి చేయాలనే ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కులగణన కోసం ప్రభుత్వం ఇప్పటికే జీవో నెం 199 ద్వారా నిరంజన్ చైర్మన్ గా రాపోలు జయ ప్రకాశ్, తిరుమల గిరి సురేందర్, బాల లక్ష్మి మెంబర్లుగా బీసీ కమిషన్ ను నియమించిందని, రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్మెంట్ ను నోడల్ డిపార్ట్ మెంట్ గా ప్రకటిస్తూ ప్రభుత్వం గతంలోనే ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన





తరగతులు, ఎస్సీ, ఎస్టీ పౌరులతో పాటు ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ అవకాశాలపై ప్రణాళికలు రచ్చించి వాటిని అమలు చేయడం నిమిత్తం ఈ సర్వే కోసం ఫిబ్రవరిలోనే శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేశామని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు కర్మాటక సీఎం సిద్దరామయ్య సమక్షంలో కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 4 ఫిబ్రవరి న తెలంగాణలో ఇంటింటికి సమగ్ర సర్వే చేపట్టాలని రాష్ట్ర క్యాబినెట్ తీర్మానించిందన్నారు.

# కాంగ్రెస్ నిజ స్వరూపం బయటపడింది

మొదటి పేజీ తరువాయి

అంటూ కాంగ్రెస్ రాష్ట్ర యూనిట్లకు మల్లికార్జున ఖర్గే ఇచ్చిన సూచనలను ఉద్దేశించి ప్రధాని ఈ కామెంట్ చేశారు. అవాస్తవ వాగ్దానాలను అమలుచేయడం అసాధ్యమనే వాస్తవాన్ని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడిప్పుడే గ్రహిస్తోందని మోడీ ఎద్దేవా చేశారు. అమలుకు సాధ్యం కాని హామీల వల్ల ప్రజలకు ప్రయోజనమేం ఉండదన్నారు. ఇప్పుడు యావత్ దేశ ప్రజల ఎదుట కాంగ్రెస్ పార్టీ హామీల బండారం బయటపడిందని ప్రధాని పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ ఒక పోస్ట్ చేశారు. దేశంలో కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రాన్నైనా మీరు చెక్ చేయండి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులు దారుణంగా దెబ్బతిన్నాయి అని ఆయన చెప్పారు. బూటకపు హామీలతో ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ కాలం వెళ్లదీస్తోందన్నారు. ఆ పార్టీ రాజకీయ నాటకాలకు పేదలు, యువత, రైతులు, మహిళలు బలి అవుతున్నారని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చే స్కీంలను అమలు చేయకపోగా పాత స్కీంల లబ్ధిదారుల ప్రయోజనాలకు కాంగ్రెస్ గండికొడుతోందన్నారు.

# బుద్ధవనాన్ని అగ్రస్థానానికి నిలిపేందుకు కృషి

నల్గొండ జిల్లా, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): నాగార్జునసాగర్ బుద్ధవనాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు మంత్రి జూపల్లి. పర్యాటక, ఆధ్యాత్మిక డెస్టినేషన్ సెంటర్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. నాగార్జునసాగర్ బుద్ధ వనాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి కలిసి నాగార్జున సాగర్‌లోని హిల్ కాలనీలో ఉన్న బుద్ధవనంలోని వ్యూ పాయింట్ యోగా ధ్యాన కేంద్రాన్ని మంత్రి జూపల్లి సందర్శించారు. బౌద్ధం విలసిల్లిన ఈ నాగార్జునసాగర్ ప్రాంతంలో ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే లక్ష్యంతో, వివిధ దేశాలు, ప్రాంతాల నుంచి వచ్చే టూరిస్టుల సౌకర్యార్థం త్వరలోనే ఇక్కడ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ లో స్టార్ హోటల్ ను నిర్మించనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలియజేశారు. నాగార్జునసాగర్‌లో ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రాన్ని గొప్పగా నిర్మించారని ఆయన తెలిపారు. ఆచార్య నాగార్జునుడు తిరిగిన ఈ ప్రాంతాన్ని అంతర్జాతీయ బౌద్ధ క్షేత్రంలో మరింత అభివృద్ధి చేస్తామని, సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో బుద్ధవనం ను పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు మంత్రి జూపల్లి. బౌద్ధ టూరిజం సర్క్యూట్ లో తెలంగాణలోని బుద్ధవనం ను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని, యావత్ ప్రపంచానికి బౌద్ధ వారసత్వ, సంస్కృతిని చాటి చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. బౌద్ధ టూరిజం సర్క్యూట్‌లో తెలంగాణలోని బుద్ధవనం ను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. బుద్ధుడి సమగ్ర జీవిత చరిత్రను ఒకే ప్రదేశంలో ఆవిష్కరించేలా నాగార్జునసాగర్‌లో ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రాన్ని గొప్పగా నిర్మించారని కొనియాడారు. నాగార్జున సాగర్ ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం వల్ల ఆదాయంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి జూపల్లి తెలిపారు. ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈ ప్రాంతాన్ని ప్రజలు తప్పక సందర్శించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పకడ్బందిగా అమలు చేయాలి



మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. ప్రణాళిక బద్ధంగా పనులు చేయించాలని సూచించారు. రైతుల ఆదాయం పెంచేలా, ఉపాధి హామీ నిధులతో వ్యవసాయ అనుబంధ పనులకు ప్రధాన్యత ఇవ్వాలన్నారు. శాశ్వతంగా నిలిచేలా ఉపాధి హామీ పనులు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని చెప్పారు.

ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద రూ. 1,372 కోట్లతో రైతుల ఆదాయం పెంచేందుకు, గ్రామీణ అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం అయ్యాయని తెలిపారు. ఇందులో వ్యవసాయ పొలాలకు బాటలు, 2,700 ఎకరాలలో పండ్ల తోటలు, వర్షపు నీటి నిల్వ, చెక్ డ్యామ్‌లు, బోర్‌వెల్ రీఛార్జ్ గుంతలు, గ్రామ మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించారు. మహిళా సంఘాలకు పశు కొట్టాలు, వర్మి కంపోస్టు వంటి ప్రాజెక్టులు కల్పించి ఉపాధి అవకాశాలు పెంచే దిశగా చర్యలు, అమలు ప్రణాళికలపై అధికారులతో చర్చించినట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు.

# సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ సంచలన ప్రకటన



మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసే విషయంపై ఆలోచిస్తా ప్రజల కోసం చేసేందుకు కూడా వెనుకాడను అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు శాపం అని విమర్శించారు. బీఆర్ఎస్ తిరిగి అతి త్వరలో అధికారంలోకి రాబోతోందని జోస్యం చెప్పారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. విపక్షాలపై అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. అంతకుమందు ఓ రైతు వీడియోను కేటీఆర్ పోస్టు చేశారు. పొలాల్లో కన్నీరు పెడుతుంటే తెలంగాణ సీఎం మాత్రం రోత పుట్టించే కూతలతో డైవర్షన్ పాలిటిక్స్‌తో బిజీబిజీగా ఉన్నాడని విమర్శించారు. వర్షం కారణంగా ఐకేపీ కేంద్రంలో ఉంచిన రైతుల ధాన్యం పూర్తిగా తడిచిపోయిందని ఓ రైతు విమర్శలు చేస్తున్న వీడియోను కేటీఆర్ పోస్ట్ చేశారు. కాంగ్రెస్ దళారి ప్రభుత్వం రైతులను నిండా ముంచిందన్నారు. వానాకాలం వరికోతలు సాగుతున్నాయని కానీ ఈరోజు వరకు రైతుబంధు వేయలేదని ఆరోపించారు. అకాల వర్షాలకు చాలాచోట్ల కల్లాల్లో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసి ముద్దయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలతో తీవ్ర నిరాశలో ఉన్న బీఆర్ఎస్ శ్రేణుల్లో కేటీఆర్ పాదయాత్ర ప్రకటన కాస్త జోష్ నింపనుంది.

# కేటీఆర్ వ్యాఖ్యలకు ఎంపీ రఘునందన్ రావు కౌంటర్



మొదటి పేజీ తరువాయి

అమెరికా వెళ్లి బాత్ రూంలు కడుక్కో అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పాదయాత్ర చేస్తానన్న కేటీఆర్ కామెంట్స్‌పైన రఘునందన్ రావు రియాక్ట్ అయ్యారు. అధికారంలో ఉన్న పదేళ్లు కేటీఆర్ ప్రజలను కలిసే సమయం దొరకలేదు. అధికారం పోగానే పాదయాత్ర చేస్తానంటున్నాడని విమర్శించారు. కేటీఆర్ పాదయాత్ర ప్రజల కోసం కాదని.. డబ్బు, అధికారం, ఫామ్ హౌస్ కోసమన్నారు. కాంగ్రెస్ పాలనతో మీకు పది నెలల్లోనే విసుగొస్తే.. అదే పాలన చేసిన మిమ్మల్ని పదేళ్లు ప్రజలు ఎలా భరించారని నిలదీశారు. మీ నాన్న 10 నెలలుగా ఫామ్ హౌస్‌లో ఉన్నారు.. తెలంగాణ ప్రజలకు ఏమైనా నష్టం జరిగిందా అన్న రఘునందన్ రావు.. కేటీఆర్ పాదయాత్ర కాదు.. మోకాళ్ళ యాత్ర చేసిన ప్రజలు విశ్వసించరని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌కు తన నాన్న, చెల్లె, బావతో పాటు ఎవరిపై నమ్మకం లేదన్నారు. కేటీఆర్ బామ్మర్ది ఫామ్ హౌస్ కేసులో పాలేవో.. నీళ్ళేవో తెలాలంటే సీసీ ఫుటేజ్ బయట పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆడవాళ్లు తాగుతారని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ అంటున్నారు.. తెలంగాణలో ఎక్కడైనా ఆడవాళ్లు తాగుతారా అని ప్రశ్నించారు. దీపావళికి బజార్లలో బాంబులు పేలాయి కానీ పొంగులేటి చెప్పిన కుక్క తోక పటాకులు కూడా పేలలేదని మంత్రి పొంగులేటి కామెంట్స్‌పై సెటైర్ వేశారు.

# ప్రతి జిల్లాకు ఒక మోడల్ మార్కెట్



మొదటి పేజీ తరువాయి

అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పీఏసీఎస్, మార్కెటింగ్ యార్డుల్లో సంస్థాగతంగా చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మార్కెట్ల ఆధీనంలో ఉన్న గోదాముల నిర్వహణ, ఖాళీ స్థలాలను వాణిజ్య అవసరాలకు ఉపయోగపడే విధంగా చేసి మార్కెట్ల ఆదాయం పెంచాలని, ఆ నిధులను రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేలా సౌకర్యాల కల్పనకు వినియోగించుకోవాలని కోరారు. ప్రాథమిక సహకార సంఘాలకు (పీఏసీఎస్) సంబంధించి రైతులకు మరింత సులభతరంగా, సమర్థవంతంగా సేవలు అందేలా రీ-ఆర్గనైజేషన్ చేసి, అవసరమున్న చోట కొత్త శాఖలు ఏర్పాటు చేయాలని సూచించారు. సంఘాల పరిపుష్టికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. డీసీసీబీ, డీసీఎంఎస్‌లలో గతంలో జరిగిన అవకతవకలన్నింటిపై శాఖాపరమైన విచారణను త్వరితగతిన పూర్తి చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్ చార్జీలు ఆదేశాలు వెలువడిన చోట నిధుల రికవరీ చేయాలన్నారు. మార్కెట్‌కు, జిన్నింగ్ మిల్లులకు వచ్చిన పత్తిని వెంటనే కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేయాలని, జిల్లా అధికారులు, సెక్రటరీలు రైతులకు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. వాట్స్ యాప్ సేవలను 8897281111తో వెయిటింగ్ టైం, పేమెంట్ స్టేటస్, కంప్లయింట్ ఫోరం, ఇతర సేవలను వినియోగించుకోవాలని రైతులను కోరారు. అకాల వర్షాలు వస్తున్నందున మార్కెటింగ్, వ్యవసాయ అధికారులు, సీసీఐ అధికారులు అప్రమత్తంగా ఉండి, కొనుగోలు కేంద్రాలకు రైతు తీసుకువచ్చిన పంటలు తడవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోళ్ల విషయంలో అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదని, తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ట్రాన్స్ కోకు మంజూరైన విద్యుత్ సబ్సిడీ నిధులు

మొదటి పేజీ తరువాయి

'గృహాజ్యోతి' పథకంలో జీరో విద్యుత్తు బిల్లు ఒకటి. కాగా లబ్ధిదారులు పొందుతున్న 'జీరో బిల్' కు సంబంధించిన డబ్బులు ప్రభుత్వమే ఆయా సంస్థలకు చెల్లిస్తోంది. అలాగే కొన్ని కులాల వారికి, మరికొన్ని పరిశ్రమల విద్యుత్ సబ్సిడీలను కూడా ప్రభుత్వమే భరిస్తోంది. రానున్న ఐదునెలల కాలానికి చెందిన వీటన్నిటి సబ్సిడీలను ప్రభుత్వమే భరిస్తుండగా ఆ నిధులు నేడు విడుదల చేసింది.




# మూసీ పునరుజ్జీవంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి వరుస సమీక్షలు**

**రూ. 7 వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఎస్టీపీలు**



హైదరాబాద్, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): మూసీ పునరుజ్జీవం పై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలోనే సచివాలయం వేదికగా అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. 15 రోజుల్లో గండిపేటలో గోదావరి నీళ్లు నింపేందుకు టెండర్లు పిలవడానికి చకచకా ఏర్పాట్లు చేస్తోంది. తొలి దశలో గండిపేట నుంచి బాపూఘాట్ వరకు పనులు ప్రారంభించనున్నారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా బాపూఘాట్‌ను అభివృద్ధి చేయనున్నది. కాగా, మూసీ నదిలో ప్రవేశించే నీటిని శుద్ధి చేయడం ద్వారా నది ప్రక్షాళన చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రక్రియలో ఎస్టీపీలను రూ. 7 వేల కోట్లతో ఏర్పాటు చేయనున్నారు. శుద్ధి చేసిన నీరు మూసీలో కలుస్తుండటంతో, ఈ నది కాలుష్యం తగ్గనుంది. దీని కోసం ఈ వారం లో టెండర్లను పిలవనుంది ప్రభుత్వం. ఇందుకు మల్లన్న సాగర్ నుండి ఉస్మాన్ సాగర్‌కు నీటిని తరలించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# కార్గో సేవల ద్వారా పార్సిళ్ళు నేరుగా హోమ్ డెలివరీలు

***దీపావళి పండగ సందర్భంగా ప్రారంభమైన సేవలు***

***ఈ మేరకు వివరాలు వెల్లడించిన టీజీఎస్ఆర్టీసీ***

హైదరాబాద్, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ నిర్వహిస్తున్న కార్గో సేవల ద్వారా బుక్ చేసుకున్న పార్సిళ్లను నేరుగా హోమ్ డెలివరీ చేయాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన సేవలను దీపావళి పండగ సందర్భంగా అంటే అక్టోబర్ 31వ తేదీ నుంచి ప్రారంభించింది. ఈ సేవలు రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయని తెలిపింది. అలాగే ఈ సేవల ద్వారా బుక్ చేసుకునే పార్సిళ్లకు కేజీల బట్టి రుసుం వసూల్ చేస్తామని వివరించింది. కేజీ నుంచి ఐదు కేజీల వరకు రూ. 50. అలాగే కేజీ బరువు దాటిన నాటి నుంచి ఐదు కేజీల వరకు రూ. 60. ఐదు కేజీల నుంచి 10 కేజీల వరకు రూ. 65. పది కేజీలపై నుంచి 20 కేజీల వరకు రూ. 70. 20 కేజీలపై నుంచి 30 కేజీల వరకు రూ. 75 వసుల్ చేస్తామని టీజీఎస్ఆర్టీసీ స్పష్టం చేసింది. దీనిపై మరిన్ని వివరాలు తెలుసుకోవాలనుకునే వారు.. 9030134242, 3030135242 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చని సూచించింది.

# అమల్లోకి వచ్చిన కొత్త రైల్వే రిజర్వేషన్ నిబంధనలు

మొదటి పేజీ తరువాయి

తగ్గించింది. అయితే, ఈ ఏడాది అక్టోబర్ 31 వరకు చేసిన అన్ని బుకింగ్‌లు అలాగే ఉంటాయి. రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకారం, 60 రోజుల బుకింగ్ విండో టికెట్ హోర్డింగ్ అవకాశాలను తగ్గించడంలో సహాయపడుతుంది, ప్రయాణికులకు ఎక్కువ టిక్కెట్లు ఉండేలా చేస్తుంది. 61 నుండి 120 రోజుల వ్యవధిలో చేసిన రిజర్వేషన్లలో 21 శాతం రద్దు చేయబడుతున్నట్లు గమనించినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. తాజ్ ఎక్స్‌ప్రెస్ మరియు గోమతి ఎక్స్‌ప్రెస్ వంటి కొన్ని పగటిపూట ఎక్స్‌ప్రెస్ రైళ్లు ముందస్తు రిజర్వేషన్‌ల కోసం తక్కువ సమయ పరిమితులను అనుసరిస్తాయి. విదేశీ పర్యాటకుల కోసం 365 రోజుల అడ్వాన్స్ రిజర్వేషన్ బుకింగ్ పరిమితిలో ఎలాంటి మార్పు లేదని మంత్రిత్వ శాఖ తెలిపింది.

# మహిళా స్వయం సహాయక బృందాలకు డ్రోన్‌లు

మొదటి పేజీ తరువాయి

బృందాలకు డ్రోన్‌లను అందించడానికి ఈ కేంద్ర రంగ పథకానికి వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. 2024-25 నుండి 2025-2026 మధ్య కాలంలో ఎంపిక చేసిన 14 వేల 500 మహిళా స్వయం సహాయక బృందాలకు డ్రోన్‌లను అందించడం ఈ పథకం లక్ష్యం. మార్గదర్శకాల ప్రకారం, నమో డ్రోన్ దీదీ పథకం కేంద్ర స్థాయిలో వ్యవసాయం మరియు రైతు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి మరియు ఎరువుల శాఖ కార్యదర్శుల సాధికార కమిటీచే నిర్వహించబడుతుంది. డ్రోన్ల ఖరీదులో ఎనభై శాతం మరియు యాక్సెసరీస్ ఛార్జీలు గరిష్టంగా ఎనిమిది లక్షల వరకు డ్రోన్ల కొనుగోలు కోసం మహిళా స్వయం సహాయక బృందాలకు అందించబడతాయి. నేషనల్ అగ్రికల్చర్ ఇన్‌ఫ్రా ఫైనాన్సింగ్ ఫెసిలిటీ కింద స్వయం సహాయక బృందాల క్లస్టర్ స్థాయి సమాఖ్యలు బ్యాలెన్స్ మొత్తాన్ని రుణంగా సేకరిస్తాయి. మహిళా స్వయం సహాయక బృందాల సభ్యుల్లో ఒకరు తప్పనిసరిగా డ్రోన్ పైలట్ శిక్షణ మరియు పోషకాలు మరియు పురుగుమందుల దరఖాస్తు కోసం వ్యవసాయ ప్రయోజనం కోసం అదనపు శిక్షణతో కూడిన 15 రోజుల శిక్షణ కోసం ఎంపిక చేయబడతారు. లీడ్ ఫర్టిలైజర్ కంపెనీలు రాష్ట్రాలకు బాధ్యత వహిస్తాయి. వారు రాష్ట్ర శాఖలు, డ్రోన్ తయారీదారులు, స్వయం సహాయక బృందాల క్లస్టర్ స్థాయి సమాఖ్యలు మరియు రైతులతో అవసరమైన సమన్వయాన్ని ఏర్పరుస్తారు. డ్రోన్‌లను లీడ్ ఫర్టిలైజర్ కంపెనీలు న్యాయమైన మరియు పారదర్శక ప్రక్రియ ద్వారా కొనుగోలు చేస్తాయి. నమో డ్రోన్ దీదీ స్కీమ్‌ను సత్వరమే అమలు చేయడానికి మరియు అమలు చేయడానికి ఈ కార్యాచరణ మార్గదర్శకాలను అర్థవంతంగా ఉపయోగించుకోవాలని మంత్రిత్వ శాఖ అన్ని వాటాదారులను కోరింది.

# ఈ యేడాది నుండే గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్

మొదటి పేజీ తరువాయి

చేస్తామని చెప్పారు. పర్యావరణ, స్పోర్ట్స్, కల్చర్, దివ్యాంగులకు రంగాల్లో కృషి చేసిన వారికి అవార్డులు అందజేస్తామన్నారు. మొత్తం 8 అవార్డులు ప్రదానం చేస్తామని ప్రైజ్ మనీ కింద రూ.2 లక్షలు ఇస్తామని పేర్కొన్నారు. ఈ అవార్డ్ పొందాలంటే తెలంగాణలో కనీసం 5 ఏళ్ళు ఏదైనా రంగంలో పనిచేసి ఉండాలని సూచించారు. ఇనిస్టిట్యూషన్ కేటగిరీ, ఇండివిజువల్ కేటగిరీలుగా అవార్డులు ఉంటాయన్నారు. అవార్డుల కోసం ఆన్ లైన్, ఆఫ్ లైన్‌లో అప్లికేషన్లు ఇవ్వొచ్చని తెలిపారు. 2024, నవంబర్ 2 నుంచి అప్లికేషన్స్ స్వీకరిస్తామని ఈ నెల (నవంబర్) 23 సాయంత్రం 5 గంటలకు దరఖాస్తు గడువు ముగిస్తుందని పేర్కొన్నారు. 2025, జనవరి 26న రాజ్ భవన్‌లో జరిగే ఎట్ హోం కార్యక్రమంలో అవార్డులు ప్రధానం చేస్తామని ఆయన తెలిపారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## కంచెలతో ఈశాన్యం శాంతించేనా

భారత్, మయన్మార్ మధ్య స్వేచ్ఛా రవాణా వ్యవస్థ (ఎఫ్ఎంఆర్)ను రద్దు చేయాలని, మెరుగైన నిఘాకు వీలుగా 1640 కిలోమీటర్ల నిడివి గల సరిహద్దులో కంచె వేయాలని, గస్తీ మార్గం నిర్మించాలని కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ తీసుకున్న నిర్ణయం పట్ల తిరుగుబాటు సంస్థ నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ (ఐజాక్ ముయివా గ్రూప్) (ఎన్ఎస్సిఎన్ ఐఎం) సహా నాగా సంస్థలు, మిజో సంస్థలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. అరుణాచల్‌ప్రదేశ్, అసోం, మణిపూర్ ముఖ్యమంత్రులు ఆ నిర్ణయాన్ని స్వాగతించారు. మిజోరామ్, నాగాలాండ్ ముఖ్యమంత్రులు రెండు దేశాల మధ్య సరిహద్దు పొడుగునా ముళ్ల కంచె వేయడాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఆ రాష్ట్రాల్లో ఒక్క అసోం మాత్రమే మయన్మార్‌తో సరిహద్దును పంచుకోవడం లేదు. ఎటువంటి వీసా లేకుండా పరస్పర భూభాగంలోకి 16 కిమీ వరకు వెళ్లడానికి సరిహద్దువాసులను అనుమతిస్తున్న ఎఫ్ఎంఆర్ ఒప్పందాన్ని రద్దు చేయాలని మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ 2023 సెప్టెంబర్‌లో కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. 2023 మే 3 నుంచి మణిపూర్‌లో జాతుల మధ్య హింసాకాండ రెచ్చగొట్టడానికి తీవ్రవాదులు ఎఫ్ఎంఆర్‌ను దుర్వినియోగం చేస్తున్నారని మణిపూర్ సిఎం బీరేన్ సింగ్ వాదించారు. భారత్, మయన్మార్ మధ్య 1640 కిలోమీటర్ల నిడివి గల అంతర్జాతీయ సరిహద్దు పొడుగునా కంచె వేయడానికి, రోడ్లు నిర్మించడానికి కేంద్రం రూ. 31 వేల కోట్లు ఖర్చును ఆమోదించినట్లు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు. బీరేన్ సింగ్ వాదనతో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఏకీభవిస్తూ, భారత్‌మయన్మార్ సరిహద్దులో కంచె నిర్మాణం మణిపూర్‌లో హింసాకాండ కట్టడికి కేంద్రం అనుసరిస్తున్న వ్యూహాల్లో ఒకటి అని చెప్పారు. మణిపూర్‌లో జాతుల మధ్య హింసాకాండకు ప్రధాన కారణమైన సరిహద్దులో 30 కిలోమీటర్ల మేర కంచె పని పూర్తి అయిందని అమిత్ షా తెలియజేశారు. మణిపూర్, కేంద్ర హోమ్ శాఖ మంత్రి వాదనను సహేతుకమైన వ్యక్తులు అంగీకరించడం లేదు. స్వాతంత్ర్యం ముందు కాలం నుంచే ఎఫ్ఎంఆర్ అమలులో ఉన్నదని, ఈ ప్రాంతంలో వివిధ జాతి, వర్గాల మధ్య ఆ విధంగా భారీ స్థాయిలో హింసాకాండ చోటు చేసుకోలేదని వారు వాదిస్తున్నారు. మైతైలు కుకీల జాతుల ఘర్షణలు 2023 మేలో మాత్రమే మొదలై ఇప్పటికీ కొనసాగుతున్నాయి. అందువల్ల మణిపూర్ సిఎం, కేంద్ర హోమ్ శాఖ మంత్రి ఆందోళనలు సరికాదన్నారు. ఎఫ్ఎంఆర్ రద్దుకు రెండు దేశాల మధ్య సరిహద్దుల పొడుగునా కంచె వేయడానికి తీసుకున్న నిర్ణయం మయన్మార్, ఆగ్నేయాసియాతో సన్నిహిత వాణిజ్యం, అనుసంధానం, ప్రజల మధ్య సంబంధాల పెంపునకు 'పొరుగు దేశాలు ముందు' విధానం, 'తూర్పు వైపు కార్యాచరణ' అన్న కేంద్ర ప్రభుత్వ ప్రకటిత సిద్ధాంతాలకు భిన్నమైనది. వలస పాలకుల సమయం నుంచి కూడా ఉనికిలో ఉన్న మయన్మార్‌తో మన సరిహద్దు రవాణా వ్యవస్థను కూడా కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తిరగతోడుతున్నట్లు అయింది. అది మన సన్నిహిత పొరుగు దేశంతో సరిహద్దును సీల్ చేసినట్లు అయింది. ఇప్పుడు మణిపూర్ మయన్మార్‌తో పంచుకుంటున్న 390 కిమీ సరిహద్దులో దాదాపు పది కిమీ మేర కంచె వేయడమైంది. మిజోరామ్ ప్రధాన విద్యార్థుల సంస్థ మిజో జిర్లాయ్ పావల్ (ఎంజడ్‌పి) భారత్ మయన్మార్ సరిహద్దులో కంచె వేయాలన్న, స్వేచ్ఛా రవాణా వ్యవస్థను రద్దు చేయాలన్న కేంద్రం నిర్ణయం పట్ల ఐజాల్ నిరసన తెలియజేసింది. భారత్, మయన్మార్, బంగ్లాదేశ్ మధ్య బ్రిటిష్ వారు రూపొందించిన అంతర్జాతీయ సరిహద్దులు మిజో ప్రజలను, వారిని సంప్రదించకుండానే వేరు చేశాయని ఎంజడ్‌పి నాయకులు వాదించారు. ఎఫ్ఎంఆర్‌ని వినియోగించుకుంటూ భారత్‌లోకి అక్రమంగా వలస వచ్చేందుకు మయన్మార్‌లోని తమ బంధువులకు సాయం చేస్తున్నారని మణిపూర్ కుకీలపై ఆరోపణలు ఉన్నాయి. 'మయన్మార్‌కు చెందిన చిన్ కుకీ నార్కో ఉగ్రవాదులు' మణిపూర్‌లో హింసాకాండకు బాధ్యులని మైతైలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ మణిపూర్ సమైక్యత సమన్వయ కమిటీ (సిఒసిఒఎంఐ కొకోమి) ఆరోపించింది. మయన్మార్ నుంచి 'అక్రమ వలస' మైతైల సంస్కృతి, అస్తిత్వానికి ముప్పుగా పరిణమించిందని కొకోమి నేత ఒకరు ఆరోపించారు. కుకీలు మయన్మార్‌లోని 'డ్రగ్ లార్డ్' ప్రేరేపణతో మణిపూర్ కొండల్లో గంజాయి అక్రమంగా సాగు చేస్తున్నారని, ఆ డ్రగ్స్‌ను తక్కిన భారతానికి, ఇతర ఆగ్నేయాసియా దేశాలకు పంపుతున్నారని మైతైల సంస్థలు ఆరోపిస్తున్నాయి. కుకీ సమాజ సంస్థలు ఆ ఆరోపణలను గట్టిగా తిరస్కరించాయి. మణిపూర్‌లో అసోం తరహా ఎన్‌పిఆర్‌ను కోరడం ద్వారాను, భారత్‌లో కుకీల చరిత్రను చెరిపివేయడం ద్వారాను కుకీలు అందరినీ అక్రమ వలసదారులుగా చిత్రించేందుకు మైతైలు ప్రయత్నిస్తున్నారని కుకీలు ఆరోపించారు. భారత్‌లో, మయన్మార్‌లో నివసిస్తున్న గ్రేటర్ జో సమాజాలకు చెందిన ప్రజలను ఒకే సంస్థ కింద 'ఏకీకరణ చేయాలన్న' డిమాండ్‌ను జాతి భావనలను పంచుకునే మిజోలు, కుకీలు, హమర్‌లు తీవ్రతరం చేశారు. భారత్, మయన్మార్ రెండింటిలోనూ ఉన్న కుకీలు, మిజోలు, హమర్‌లు, మయన్మార్, బంగ్లాదేశ్‌కు చెందిన చిన్‌లు గ్రేటర్ జో సమాజంలో ఉన్నారు. బంగ్లాదేశ్ నుంచి సుమారు వెయ్యి మంది చిన్ కాందిశీకులకు మిజోరామ్ కూడా ఆశ్రయం కల్పించింది. 'తిరుగుబాటువాదులు', బంగ్లాదేశ్ భద్రత బలగాల మధ్య సంఘర్షణ అనంతరం వారు చిట్టగాంగ్ పర్వత శ్రేణులకు పారిపోయారు. శతాబ్దాల తరబడి సీమాంతర గిరిజన సమాజాల మధ్య సన్నిహిత సాంప్రదాయక, ఆచారగత, బంధుత్వ సంబంధాలు, వలస పాలన నాటి సరిహద్దుల కృత్రిమ, నిరంకుశ స్వభావాన్ని గుర్తిస్తూ ఎఫ్ఎంఆర్ రూపొందింది. బ్రిటిష్ వారు అసోం, మణిపూర్‌లను (మొదటి బర్మా యుద్ధం తరువాత బర్మీస్ కాన్‌బాంగ్ రాజవంశం నుంచి స్వాధీనం చేసుకున్న ఇతర ప్రాంతాలతో పాటు) తమ అధీనంలో తీసుకున్నప్పుడు 1826లో యండబో సంధి దరిమిలా భారత్, అప్పటి బర్మా మధ్య సరిహద్దులను బ్రిటన్ గీసినప్పటికీ సీమాంతర సంబంధాలను, విభజిత జాతివర్గాల మధ్య కదలికలను పరిమితం చేసే ఏ ప్రయత్నమైనా ఇబ్బందులు సృష్టిస్తుందని వారు భయపడ్డారు. మణిపూర్, నాగాలాండ్‌లో ఉండే ఎన్ఎస్సిఎన్ ఇజాక్‌ముయివా వర్గం సరిహద్దుకు రెండు వైపుల నివసించే నాగాలతో సంబంధం తెంచుతుందనే భావనతో కంచె ప్లాన్‌ను వ్యతిరేకించింది. అదే విధంగా మయన్మార్‌లో ఉండే ఖప్లాంగ్ యుంగ్ ఆంగ్ వర్గం కూడా కంచె నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నది. భారత్ మయన్మార్ సరిహద్దులో ముళ్ల కంచె ఏర్పాటును మిజోరామ్ ముఖ్యమంత్రి లాల్దుహోమా, నాగాలాండ్ ముఖ్యమంత్రి నైఫియు రియో కూడా వ్యతిరేకిస్తున్నారు.

## అలంకరణ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలన

**- భారీ భద్రత బలగాల మధ్య అలంకరణ ఊరేగింపు**

**- అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రజలు సహకరించాలి**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఆత్మకూర్, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): నేటి నుంచి ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా ఈనెల ఆరవ తేదీన జరగబోయే స్వామివారి అలంకరణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ స్థానిక ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ తో ఆయన సమావేశమై అలంకరణ బ్రహ్మోత్సవాలు ఏర్పాట్ల గురించి చర్చించారు. అలంకరణ మహోత్సవ సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచనలను పలు సలహాలను పోలీస్ సిబ్బంది వారికి తెలియజేశారు. అనంతరం ఏర్పాటను ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ ఆరవ తేదీ జరగబోయే స్వామివారి అలంకరణ ఊరేగింపు కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని 80 మంది పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ వివిధ మండలాల ఎస్ఐలు నరేందర్, సురేష్, శేఖర్ రెడ్డి పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## నరసింహస్వామి జాతర ఏర్పాట్లను పరిశీలనలో అదనపు కలెక్టర్





మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో కురవి మండలం, కందికొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, (వెంకటేశ్వర స్వామి) జాతర ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా కురవి మండలం కందికొండ గ్రామంలో జరుగు జాతరను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు సౌకర్యవంతంగా జాతర నిర్వహించేందుకు, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, తదితర అన్ని విభాగాల సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఆయన వెంట కురవి తహసిల్దార్ సునీల్ రెడ్డి, అన్ని విభాగాల సిబ్బంది ఉన్నారు. అనంతరం మరిపెడ మున్సిపల్ పరిధిలోని నాలుగు, ఆరవ వార్డులలో జరుగుతున్న హౌస్ వెరిఫికేషన్ సర్వేను మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, సంబంధిత సిబ్బందితో కలిసి పరిశీలించారు.

## నేడు ఉమ్మడి జిల్లాలో బీసీ కమిషన్ పర్యటన

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్**

మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి, సామాజిక రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నేతృత్వంలో నవంబర్ 2వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు హనుమకొండ కలెక్టరేట్ లో సమావేశం కానున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి వరంగల్ (వరంగల్, హనుమకొండ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి , మహబూబాబాద్, జనగాం ) జిల్లాల ప్రజలు బి.సి. కమీషన్ చైర్మన్, బృందం సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు. బిసి కమిషన్ సభ్యులు జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాల వారు అనగా ఎస్.సి / ఎస్.టి / బి.సి / మైనారిటీ / సంచార జాతుల వారి సామాజిక, రాజకీయ, మరియు ఆర్థిక విశ్లేషణ పై ప్రజాబిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని. జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజా ప్రతినిధులు, ఆసక్తికలవారు తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకముగా బి.సి. కమీషన్ బృందం వారికి అందజేయవచ్చును. అభ్యర్థనతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన పార్మాట్ ను పూరించి (6) సెట్లను హనుమకొండ కలెక్టరేట్ లో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు అని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎనుమరేషన్ బ్లాక్లో ఇళ్ల జాబితా పకడ్బందీగా చేపట్టాలి

**- ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వెయ్యాలి**

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు జిల్లా, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): ఎనుమరేషన్ బ్లాక్ లో ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలనీ, ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వెయ్యాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం నూగూరు వెంకటాపురం మండలంలోని బొల్లారం, నూగురు, చొక్కాల గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6వ తేదీ నుండి చేపట్టే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఏటూరు నాగారం మండలంలోని ముళ్ళకట్ట గ్రామంలో హౌస్ లిస్టింగ్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఎనుమరేషన్ బ్లాక్ లో ఒక్క ఇల్లు కూడా వదిలివేయకుండ ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలనీ, ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వేయాలని అధికారులను సూచించారు. హౌస్ లిస్టింగ్ చేయు సమయంలో ఇంటి యజమాని పేరు, ఫోన్ నంబర్ నమోదు చేసుకోవాలని తెలిపారు. మండల అభివృద్ధి అధికారులు, మండల తాహసిల్దార్లు, మండల పంచాయతీ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులతో, ఎనిమిరేటర్స్, సూపర్వైజర్లతో సమన్వయం చేసుకొని ఏ రోజు ఏ గ్రామం నందు, ఏ వార్డు నందు హౌస్ లిస్టింగ్ జరుగుతుందో దానికి సంబంధించిన వివరాలు ప్రజలందరికీ ముందస్తుగా తెలియచేయాలని సూచించారు. శనివారం, ఆదివారం రెండు రోజులు హౌస్ లిస్టింగ్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేయడం, ప్రతి ఇంటికి సంబంధించిన వివరాలు తీసుకోవడం కొరకు ఎనుమరేటర్స్ ఇంటింటికి రావడం జరుగుతుందనీ, జిల్లా ప్రజలందరూ వారు వారి ఇంటి వద్ద ఉండాలని ఈ యొక్క సర్వేకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

## సదర్ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ

పాలకవీడు, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): నవంబర్ 3వ తారీకు ఆదివారం నాడు కోదాడ లో జరిగే సదర్ సమ్మేళనం ను విజయవంతం చేయాలని శుక్రవారం సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం గుండ్లపహాడ్ గ్రామంలో సదరు సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ సదర్ కమిటీ అధ్యక్షులు జక్కుల నరేందర్ యాదవ్, కోశాధికారి కోడి ఉపేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జడ అంజి యాదవ్, ఉపాధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్, లు మాట్లాడుతూ సదర్ సమ్మేళనంలో అత్యధిక సంఖ్యలో యాదవ పెద్దలు యువకులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఇంచార్జ్ గడ్డం అనిల్ యాదవ్, మరియు సాయికుమార్ యాదవ్, లింగరాజు యాదవ్, రవి యాదవ్, నాగయ్య యాదవ్, హరికృష్ణ యాదవ్, నరేష్ యాదవ్, పవన్ యాదవ్, సోమయ్య యాదవ్, నాగయ్య యాదవ్, నాగేశ్వరరావు యాదవ్, కోటేశ్వరరావు యాదవ్, సతీష్ యాదవ్, వెంకన్న యాదవ్, మరియు గుండ్లపహాడ్ యాదవ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు జిల్లాలో బిసి కమిషన్ పర్యటన

వరంగల్ జిల్లా, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు నవంబర్ 2వ తేదీన (శనివారం) హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అన్ని వర్గాల ప్రజల సమగ్ర సమాచార సేకరణపై ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నేడొక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లాలోని అన్ని కులాలకు సంబంధించిన ఆసక్తి కలిగిన ప్రతినిధులు వారి వారి కులాలలో ఉన్న సమస్యలు రాజకీయపరమైన, సామాజికపరమైన, ఆర్థికపరమైన అభ్యర్ధనలు, సలహాలు, ఆక్షేపణలను, తమ అభిప్రాయాలను, విజ్ఞప్తులను కమిషన్ చైర్మన్ లేదా సభ్య కార్యదర్శి పేరిట బహిరంగ విచారణ రోజున 6 సెట్ల కాపీలతో పాటు 20/– రూపాయలు నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపరు అఫిడవిట్ తో సమర్పించి ప్రత్యక్ష విచారణకు హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో హాజరు కావలసినదిగా కలెక్టర్ ఆ ప్రకటన లో కోరారు.

## నేడు సమగ్ర సమాచార సేకరణపై ప్రజాభిప్రాయ సేకరణ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు నవంబర్ 2వ తేదీన హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అన్ని వర్గాల ప్రజల సమగ్ర సమాచార సేకరణపై ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్నట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు. జిల్లా పరిధిలోని బిసి, యం.బి.సి, ఎస్.సి, ఎస్టీ, ఓ బి.సి మరియు మైనారిటీ కులాలకు చెందిన ప్రతినిధులు వ్యక్తిగతంగా కానీ సంస్థ తరుపున కానీ కులాలలో ఉన్నటువంటి సమస్యలు రాజకీయ, సామాజిక, ఆర్థికపరమైన అభ్యర్ధనలు, సలహాలు మరియు ఆక్షేపణలను కమిషన్ చైర్మన్ లేదా సభ్య కార్యదర్శి పేరిట బహిరంగ విచారణ రోజున 6 సెట్ల కాపీలతో పాటు 20/– రూపాయలు నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపరు అఫిడవిట్ తో సమర్పించి ప్రత్యక్ష విచారణకు హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో హాజరు కావలసినదిగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు.

## నేడే బీసీ కమిషన్ బృందం రాక

హనుమకొండ జిల్లా, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర బీసీ కమిషన్ బృందం రాష్ట్రవ్యాప్త ప్రజాభిప్రాయ సేకరణకు చేపట్టిన పర్యటనలో భాగంగా శనివారం హనుమకొండ జిల్లాకు వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి దామాషా ప్రకారం ప్రజాభిప్రాయ సేకరణ కోసం బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి వస్తున్నట్లు పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా కు చెందిన ప్రజా ప్రతినిధులు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కుల సంఘాల ప్రతినిధుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వరంగల్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి బీసీ కమిషన్ బృందం దరఖాస్తులను స్వీకరిస్తుందన్నారు. బీసీ కమిషన్ బృందం రాకకు సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేసినట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## ఎంజేపీ బాలికల పాఠశాలలో సీఎం, డెప్యూటీ సీఎంలకు పాలాభిషేకం



రఘునాథపల్లి, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల రఘునాథపల్లి, కరుణాపురం నందు శుక్రవారం దీపావళి పండుగ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మెస్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కకి మరియు రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఎంజేపీ రఘునాథపల్లి బాలికల పాఠశాలలో పాలాభిషేకం చేయడం జరిగినది. విద్యార్థినిలు చాలా సంతోషం వ్యక్తం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ టి గురుబ్రహ్మం ఏటీపీ అంజలి డిడబ్ల్యూ సుజాత జూనియర్ అసిస్టెంట్ ఎల్ రాజయ్య టీచర్స్ సౌభాగ్యవతి, సరిత,స్వరూప, ప్రభ, శశిరేఖ,శిరీష,హెల్త్ సూపర్వైజర్ తదితర విద్యార్థినిలు పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## కర్పూరం పరిశ్రమలో ఆరుగురు కూలీలకు అస్వస్థత

తెలుగునాడు, శింగనమల: అనంతపురం జిల్లా శింగనమల మండలం లోలూరులోని కర్పూరం పరిశ్రమలో ప్రమాదం చోటుచేసుకుంది. నిర్వహణలో భాగంగా పరిశ్రమలోని రియాక్టర్లు శుభ్రం చేస్తుండగా ఊపిరాడక ఆరుగురు కూలీలు స్పృహ తప్పి పడిపోయారు. స్పందించిన తోటి సిబ్బంది వెంటనే స్పందించి రియాక్టర్ నుంచి బయటకు తీసుకొచ్చి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతపురంలోని సర్వజన ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం కూలీలకు ఆక్సిజన్ అమర్చి వైద్యం అందిస్తున్నారు. అయితే, వారి పరిస్థితిపై ఇప్పుడే ఎలాంటి నిర్ధరణకు రాలేమని వైద్యులు చెబుతున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



శాయంపేట, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాయంపేట మండలంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు శుక్రవారం శాయంపేట మండల పరిధిలోని జోగంపల్లి, కొప్పుల, వసంతాపూర్-1, 2 సెంటర్లు, సూర్యనాయక్ తండా, కాట్రపల్లి, ప్రగతిసింగారం, పత్తిపాక, మైలారం, గట్లకానిపర్తిలి గ్రామాలలో ఐకేపీ, ఓడీసీయంఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో విక్రయించాలని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2320 ఇస్తుందని, అదేవిధంగా, సాధారణ రకానికి రూ.2300 ఇస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా, క్వింటా ధాన్యానికి అదనంగా మరో రూ.500 బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజ్వల్ సీఈవో పి.రామమూర్తి మండలంలోని నూర్జహాన్ పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. ఇట్టి విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నూర్జహాన్ పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జోగంపల్లి చలివాగు ప్రాజెక్టు చెరువులో ఉచిత చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే శాయంపేట మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జోగంపల్లి చలివాగు ప్రాజెక్టు చెరువులో హన్మకొండ జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లలను వదిలే కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి నాగమణి, కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు 72వేల ఉచిత చేప చేపలను వదిలారు. అనంతరం అక్కడ చెరువు కట్టపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్యకారుల ఆర్థికాభివృద్ధికి నూరు శాతం రాయితీపై ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మత్యకారుల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఉచిత చేప పిల్లలు పంపిణీ ద్వారా మత్యకారులకు ఆదాయ వనరులను మెరుగుపరుచుకోవడంతో పాటు జలాశయాలల్లో చేపల ఉత్పత్తిని పెంచేందుకు దోహదపడుతుందని అన్నారు.

# కేంద్ర పథకాల అభివృద్ధి వివరాలను అందించాలి



జనగాం, నవంబర్, 01 (తీన్మార్ న్యూస్): జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల పనితీరును పర్యవేక్షణ బృందం సందర్శించి పరిశీలిస్తున్నందున సంబంధిత అధికారులు సమగ్ర వివరాలను అందించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అభివృద్ధి పరిశీలించేందుకు కేరళ రాష్ట్రం తిరువనంతపురంలోని డైరెక్టర్, సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్మెంట్,అండ్ డెవలప్మెంట్, నుండి వచ్చిన జాతీయ స్థాయి మోనిటరింగ్ బృంద సభ్యులు జుబేద్ కివీస్, జన్సి లారెన్స్ జిల్లాలోని సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయస్థాయి పర్యవేక్షణ బృందం 2024, నవంబర్ 1వ తేదీ నుండి 8 వ తేదీ వరకు జిల్లాలో పర్యటించి సుమారు 12 కేంద్ర అభివృద్ధి పథకాల పనితీరును పరిశీలించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని జనగామ జిల్లాలో చేపడుతున్న గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్మెంట్ అండ్ డెవలప్మెంట్ తిరువనంతపురం, కేరళ డైరెక్టర్ ను ఆదేశించి ఉన్నారని, అందుకుగాను కేంద్ర బృందం జిల్లాలో పర్యటించ నున్నదన్నారు. జిల్లాలో 4 మండలాలైన జనగామ, దేవరుప్పుల, స్టేషన్ ఘన్పూర్, కొడకండ్ల మండలాలలో ఒక్కొక్క మండలంలో ఐదు గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని 20 గ్రామ పంచాయతీలలో 10 గ్రామపంచాయతీ లను తప్పక సందర్శించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, దీన దయాళ్ అంత్యోదయ యోజన, ఆసరా పెన్షన్లు, ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన పథకం కింద వాటర్ షెడ్లు, చెక్ డ్యామ్లు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద పంచాయతీరాజ్ శాఖ రహదారులు, డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మోడరైజేషన్ క్రింద చేపట్టిన అభివృద్ధి పథకాలను పర్యవేక్షిస్తున్నందున సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణలో చేపడుతున్నందున సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పి డిప్యూటీ సి.ఈ.ఓ. సరిత, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారులు శ్రీనివాస్, చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాలకు గుర్తింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): ఈనెల 6 నుండి మొదలయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శుక్రవారం పాల్వంచ మండలం పునుకుల గ్రామంలో నిర్వహిస్తున్న కుటుంబాలకు గుర్తింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని ఎన్యుమరేటర్లకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి ఒక్క ఎన్యూమరేటర్ వారికీ కేటాయించిన బ్లాక్ ప్రకారముగా ప్రతి ఇంటిని ప్రతి కుటుంబము ను గుర్తించాలని, ఈరోజు నుండి 3 వ తేదీ వరకు ఇట్టి ఇంటి గుర్తింపును పూర్తి చేసి ప్రతి కుటుంబము న కు హౌస్ లిస్టింగ్ స్టికర్ ను అతికించాలని తెలియచేసినారు. ఎన్యూమరేటర్లు తు.చ తప్పక ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని నింపాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి ఇంటి నుండి స్పష్టత కల్గిన ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు.ఈ సర్వే ఉద్దేశ్యం రాష్ట్రము లోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి మరియు రాజకీయ అవకాశములు మెరుగు పరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం మరియు వాటిని అమలు చేయడం ప్రభుత్వ లక్ష్యమని ప్రజలకు తెలియ చేసి అందరు ఇంటింటి కుటుంబ సర్వే లో పాల్గొనేలా చేయాలి అని తెలియ చేసినారు. ఎన్యూమరెటర్లు సర్వే చేయుటకు తీసుకోవాలసిన జాగ్రత్తలు,సూచనలు తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ కె విజయభాస్కర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి శ్రీ బి నారాయణ, పంచాయతీ కార్యదర్శి బి బాబూరావు, అంగన్వాడీ టీచర్లు,ప్రజలు పాల్గొన్నారు.

# స్వంత ఇంటి పథకంపై కోల్బెల్టు ఎమ్మెల్యేలు స్పందించాలి

**టిజిఎల్బికెఎస్(ఇఫ్టు)రాష్ట్ర కార్యదర్శి సాలిగామ మల్లేష్**

**ఎన్నికల హామీగా మారిన స్వంత ఇంటి పథకం**

**ఓట్లు వేయించుకున్నాకా మొహం చాటేస్తున్నారు**

**కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు స్పందించాలి**

గోదావరి ఖని: రాష్ట్రంలో గడిచిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేస్తామని నాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చి మరిచారని, దీనిపై కోల్బెల్టు ప్రాంత ఎమ్మెల్యేలు స్పందించాలని తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఇఫ్టు) రాష్ట్ర కార్యదర్శి సాలిగామ మల్లేష్ సూచించారు. ఈ మేరకు తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఇఫ్టు) ఆర్జి టు ఏరియా ప్రెసిడెంట్ గుర్రం రవి అధ్యక్షతన జరిగిన స్థానిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ఏ ఎన్నికలు వచ్చినా సింగరేణి కార్మికుడికి సొంత ఇంటి పథకం అమలు చేస్తామని కల్లి బొల్లి మాటలు చెబుతూ గద్దెనెక్కుతున్నారన్నారు. 40 సంవత్సరాలు సింగరేణి కోసం తన రక్త మాంసాలను ధారపోసి పదవి విరమణ అనంతరం వచ్చే డబ్బులన్ని తన ఇంటి నిర్మాణానికే ఖర్చు చేసుకొని, ఇక బ్రతికినన్ని రోజులు ఉత్త చేతులతో చాలీచాలని జీవితాలను గడుపుతున్నారన్నారు. అనేక దశాబ్దాలుగా సొంత ఇంటి పథకం హామీ ఇచ్చి లబ్ది పొందిన కేంద్ర ,రాష్ట్ర రాజకీయ పార్టీలు ఉన్నాయి, ట్రేడ్ యూనియన్లు ఉన్నాయన్నారు. కానీ గద్దనెక్కాక కనీసం ఆందోళనలకు పూనుకొని, యాజమాన్యంపై ఒత్తిడి తేవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కోల్బెల్టు ప్రాంత ఎమ్మెల్యేలు, మంత్రులు సింగరేణిలోని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలతోపాటు ఇతర సంఘాలు సైతం అటు యాజమాన్యం పైన, ఇటు రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చి సింగరేణి కార్మికుడికి సొంత ఇంటి పథకం అమలు చేపించే విధంగా ఐక్యవేదికగా ఏర్పడి ,ఉద్యమ కార్యాచరణనకు పూనుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఈ రాజేందర్,బి తిరుపతి,బి రవి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జాగ్రత్తగా సమగ్ర సర్వే చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగాం, నవంబర్ 01 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ పరిధిలో చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సందర్శించి పరిశీలించారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తో కలిసి కలెక్టర్ జనగామ మున్సిపల్ లోని 21,22,25 వార్డుల్లో పర్యటించి సర్వే తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రొఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను పొందుపరచాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి వివరాలను సేకరించాలని తెలిపారు. మ్యాప్ ఆధారంగా సర్వే చేపట్టాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంటమున్సిపల్ అధికారులు, సూపర్ వైజర్ లు, ఎన్యుమరేటర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టపాసుల వెలుగులతో మెరిసిన లోగిళ్లు

**- మండల వ్యాప్తంగా హ్యాపీ దీపావళి**

**- అంబరాన్ని అంటిన దీపావళి వేడుకలు**



పెద్దవూర : మండల.వ్యాప్తంగా దీపావళి సంబురాలు అంబరాన్నంటుతున్నాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి సూచికగా, నరకాసురుడిని సత్యభామ వధించిన గెలుపునకు గుర్తుగా ఇలా పలు విధాల జరుపుకునే దివ్వెల వేడుకలు ఘనంగా జరిగాయి.లక్ష్మీదేవి పూజ, నోముల నేపథ్యంలో పూల మార్కెట్లు, టపాసుల దుకాణాలు కిటకిటలాడాయి. చిన్నాపెద్దా పెద్ద బాణసంచా పేలుస్తూ ఆనందోత్సహాలతో గడుపుతున్నారు. విజయానికి ప్రతీకగా, చీకటిని పారదోలి వెలుగులు తెచ్చే పండుగ దీపావళి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.పూల దండలు, మామిడి కొమ్మలతో అందంగా అలంకరించిన ఇళ్లన్ని దీపపు కాంతులతో ధగధగలాడుతున్నాయి. పండుగ పూట ప్రత్యేక పూజలు చేసి బంధువులు, స్నేహితులతో కలిసి మిఠాయిలు పంచుకున్నారు. టపాసులు కాలుస్తూ చిన్నాపెద్దా ఆనందోత్సహాలలో మునిగి తేలుతున్నారు. గుడులన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

# తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారిన అఘోరి ఇష్యూ



మంచిర్యాల : గత కొన్ని రోజులుగా తెలంగాణలో అఘోరి అలియాస్ శ్రీనివాస్ విషయం హాట్ టాపిక్‌గా మారింది. సోషల్ మీడియాలో ఇప్పుడు అఘోరి వీడియోలు వైరల్ అవుతున్నాయి. దీంతో అఘోరి ఇంటి దగ్గర హైటెన్షన్ నెలకొంది. మంచిర్యాల జిల్లాలోని నెన్నెల మండలం కుశ్నపల్లిలో అఘోరి అలియాస్ శ్రీనివాస్‌ను గృహ నిర్బంధంలో ఉంచారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో ఆత్మార్పణం చేసుకుంటానని అఘోరి ప్రకటించడంతో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. కుటుంబ సభ్యుల సంరక్షణలో ఉంచి పోలీసులు రెండంచెల బందోబస్తు నిర్వహిస్తున్నారు. అఘోరిని చూడటానికి పరిసర ప్రాంతాల ప్రజలు భారీగా తరలి వస్తున్నారు.

**ఎమ్మెల్యే గడ్డం వినోద్ కలిసిన అఘోరి తల్లిదండ్రులు**

బయట వ్యక్తులను గ్రామంలోకి పోలీసులు అనుమతించడం లేదు. బెల్లంపల్లిలో ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను అఘోరి అలియాస్ శ్రీనివాస్ తల్లిదండ్రులు కలిశారు. కొన్ని మీడియా సంస్థల వల్ల తాము ఇబ్బంది పడుతున్నామని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. తమ ఇంటి వైపు మీడియా రాకుండా చూడాలని ఎమ్మెల్యేను కుటుంబ సభ్యులు కోరారు. అఘోరి ఆత్మార్పణం చేసుకోకుండా చూడాలని పోలీసులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అఘోరికి అవసరమైన భద్రత కలిపించాలని పోలీసులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశించారు.

**ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం..**

కాగా.. సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. అతడిని ముంబైకి చెందిన సల్మాన్ సలీమ్ ఠాగూర్ అలియాస్ సల్మాన్ (30)గా గుర్తించారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే దురుద్దేశంతో హైదరాబాద్ సదస్సుకు సల్మాన్ హాజరయ్యాడని, ఈ క్రమంలోనే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. ఈ సదస్సుకు 151 మంది వచ్చారని, వారికి నిర్వాహకులు హెూటల్లో వసతి కల్పించారని పోలీసుల విచారణలో తేలింది.

**పోలీసుల అదుపులో నిందితులు..**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 14న తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోకి ప్రవేశించి గర్భగుడి తాళం పగులగొట్టాడు. అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశాడు. గుడిపైకి చేరుకొని పైన ఉన్న విగ్రహాన్ని పగులగొట్టడానికి యత్నించాడు. స్థానికుడు ఒకరు గమనించి ఆగంతకుడిని పట్టుకున్నాడు. ఈలోపు మరికొందరు స్థానికులు చేరుకొని ఆగ్రహావేశాలతో నిందితుడిపై దాడి చేశారు. స్థానిక మార్కెట్ పోలీసులకు నిందితుడిని అప్పగించారు. గాయాలపాలైన అతడిని పోలీసులు ఆస్పత్రికి తరలించి, చికిత్స చేయించారు. ఆ తర్వాత విచారణ చేయగా అతను ముంబైకి చెందినవాడని, పేరు సల్మాన్, బీఈ (కంప్యూటర్స్) గ్రాడ్యుయేట్ అని తేలింది.

# చందానగర్ లో డ్రగ్స్ కలకలం




హైదరాబాద్: హైదరాబాద్ నడిబొడ్డున ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ఉండే చందానగర్ ప్రాంతంలో ఏకంగా ఓ డాక్టర్ ఇంట్లోనే డ్రగ్స్ పార్టీకి ప్లాన్ చేశారు. మందు పార్టీ అంటే రొటీన్ అనుకున్నారు కాబోలు%ా% దీపావళికి కొత్తగా ట్రై చేయాలనుకున్నట్లు ఉన్నారు. అందుకే ఏకంగా డ్రగ్స్ పార్టీకి ప్లాన్ చేశారు. సిటీలోనే సంచలనంగా ఈ వ్యవహారం వివరాల్లోకి వెళ్లితే చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుల్ మొహర్ పార్క్ లో నివాసం ఉంటున్నఓ డాక్టర్ ఇంట్లో డ్రగ్స్ పార్టీకి ప్లాన్ చేశారు. పక్కా సమాచారంతో ఆ ఇంటిపై దాడులు జరిపారు చందానగర్ పోలీసులు. రాజస్థాన్ నుండి కృష్ణారాం అనే వ్యక్తి డ్రగ్స్ తెచ్చి నగరం హైదరాబాద్ లో విక్రయిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలంలో 18 లక్షల విలువ చేసే 150 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ ను సీజ్ చేశారు. ఈ కేసులో ముగ్గురిని అదుపులోకి తీసుకోగా మరో ఐదుగురు పరారీలో ఉన్నారు. డ్రగ్స్ కేసులో కృష్ణారాం తో పాటు మరో ఏడు మంది కేసు నమోదు చేశారు. చందానగర్ పోలీసులు మిగతా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# మద్యం అమ్మకాల్లో తెలంగాణ టాప్, రెండో స్థానంలో ఏపీ



హైదరాబాద్ : మద్యం అమ్మకాల్లో తెలంగాణ టాప్‌గా నిలిచింది. రాష్ట్రంలో ప్రతిరోజూ లక్షలాది లీటర్ల మద్యం విక్రయాలు సాగుతున్నాయి. దక్షిణ భారతదేశంలో మద్యం అమ్మకాల్లో తెలంగాణ మొదటి స్థానంలో నిలిస్తే, ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచింది. తెలంగాణలో గత ఏడాది సగటున ఒక్కొక్కరు రూ.1,623 మద్యం కోసం ఖర్చు చేయగా% ఏపీలో రూ.1,306 ఖర్చు చేసినట్లు ఢిల్లీలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ పాలసీ (ఎన్ఐపీఎఫ్‌పీ) అంచనా వేసింది. పంజాబ్‌లో రూ.1,245, ఛత్తీస్‌గఢ్‌లో రూ.1,227 చొప్పున ఒక్కో వ్యక్తి ఖర్చు చేశారు. పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, త్రిపుర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని వ్యక్తులు మద్యం కోసం తక్కువ ఖర్చు చేస్తున్నారు. తెలంగాణలో 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. మరో వెయ్యి వరకు బార్లు, పబ్స్ ఉన్నాయి. ఇటీవల దసరా సందర్భంగా దాదాపు రూ.1,000 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. 11 లక్షల కేసుల మద్యం, 18 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరిగినట్లు అంచనా. దక్షిణాదిన తెలంగాణలోనే బీర్ల విక్రయాలు అత్యధికంగా అమ్ముడవుతున్నాయని సర్వేలో వెల్లడైంది. ఏప్రిల్ నుంచి అక్టోబర్ మధ్య బీర్లు తాగిన వారి సంఖ్య 302.84 లక్షలు అని వెల్లడైంది.

# దళారులకు నమ్మి మోసపోకండి..

- హన్మాజీపేట, లింగంపల్లి, బొల్లారం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోళ్లు..
- ప్రారంభించిన పాక్స్ చైర్మన్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి..

వేములవాడ రూరల్: రైతులకు సహకార సంఘాలు అండగా ఉంటాయని పాక్స్ చైర్మన్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి అన్నారు. వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట, లింగంపల్లి, బొల్లారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏనుగు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడూ సహకార సంఘాలు అండగా ఉంటాయని, పండించిన ధాన్యాన్ని రైతులు అమ్మడానికి ఇబ్బందులు పడకుండా సొసైటీ సంఘాలు కొనుగోలు చేస్తున్నాయన్నారు. ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, వరి ధాన్యాన్ని తడవకుండా రైతులు చూసుకోవాలని, వరి ధాన్యం కోసం కవర్లను అందజేస్తున్నట్లు తెలిపారు.రైతులందరూ వరి ధాన్యాన్ని దళారులకు నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. కార్యక్ర మంలో సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, వైస్ చైర్మన్ లక్ష్మీ కాంతారావు, లింగంపల్లి మాజీ



సర్పంచ్ సామ కవిత %-% తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ జంకె విజయ- శ్రీనివాస్ రెడ్డి, బొల్లారం మాజీ సర్పంచ్ సుద్దాల లచ్చయ్య,మాజీ ఉప సర్పంచ్ జంకె మధు, స్థానిక నాయకులు,కాంగ్రెస్ నాయకులు, రైతులు గ్రామస్థులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హౌస్ లిస్టింగ్ సర్వే పకడ్బందీగా చేపట్టాలి..

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..
- జిల్లా వ్యాప్తంగా మొదలైన సర్వే..
- పలు మండలాల్లో ఆకస్మికంగా తనిఖీ..

వేములవాడ : హౌస్ లిస్టింగ్ సర్వే పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) జిల్లా వ్యాప్తంగా శుక్రవారం మొదలుకాగా, బోయినపల్లి మండల కేంద్రములోని 11 వ వార్డు, అలాగే వేములవాడ అర్బన్ మండలం మారుపాక, వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లిలో చేపట్టిన సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్యుమారేటర్ బ్లాక్ లోని ఐదు ఇండ్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. సర్వే కొనసాగుతున్న విధానంపై అధికారాలను ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ



మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో భాగంగా తేదీ 01.11.2024 నుండి 03.11.2024 వరకు హౌస్ లిస్టింగ్ సేకరిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు జయశీల, రాజీవ్ మల్హోత్రా, ఎంపీఓ శ్రీధర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 28, 29న ఆదిలాబాద్ సీపీఐ(ఎం) 13వ మహాసభలు

- మహాసభలు జయప్రదం చేయాలని పిలుపు
- పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్

ఆదిలాబాద్ టౌన్: ఆదిలాబాద్ జిల్లా సీపీఐ(ఎం) 13వ మహాసభలను నవంబర్ 28, 29 తేదీలలో నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ తెలిపారు. ఈ మహాసభల జయప్రదానికి దాతలు శ్రేయోభిలాషులు ఆర్థిక, హార్దిక సహాయ, సహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు. శుక్రవారం పట్టణంలోని సుందరయ్య భవన్ లో పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్బంగా పార్టీ రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్ మాట్లాడుతూ.. జిల్లా మహాసభలు ఈ నెల 28, 29న పట్టణంలో జరుగనున్నట్లు స్పష్టం చేశారు. సీపీఐ(ఎం) పార్టీ తన శక్తిమేరకు ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడిందని, పోరాడుతుందని అన్నారు. జిల్లాను అభివృద్ధి చేయడం కోసం వామపక్ష ప్రజాస్వామిక శక్తులను ఏకం చేసి ఐక్య పోరాటలు చేసిందని గుర్తు చేశారు. ప్రధానంగా సీపీఐ(ఎం) సిమెంటు ఫ్యాక్టరీ గురించి, ఏరోడ్రమ్, ఆర్మూర్ రైల్వే లైన్, రైతుల




సమస్యల పట్ల అనేక పోరాటాలు నిర్వహించింద న్నారు. పలు సమస్యల పరిష్కారానికి రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి.. పరిష్కరినికి పోరాటాలు చేశామన్నారు. భవిష్యత్తులో జిల్లా సమగ్రభివృద్ధి కోసం ఐక్య పోరాటాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. మహాసభ ల్లో ఇందుకోసం తీర్మాణాలు చేస్తామని వెల్లడించారు. సమావేశంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లంక రాఘవులు, పూసం సచిన్, అన్నమొల్ల కిరణ్, సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు ఆత్రం కిష్టన్న, బొజ్జ ఆశన్న, ఎం.గంగన్న, ఆర్.సురేంద్రర్, మంజుల పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఓఆర్ఆర్‌పై డ్రంకెన్ డ్రైవ్‌లు..

## ఇక అడుగడుగునా నిఘా!

**లక్షకు పైగా సీసీ కెమెరాలతో అనుసంధానం**
**కేంద్ర హోం సేఫ్ సిటీ ప్రాజెక్ట్‌కు ప్రతిపాదనలు**
**ఔటర్ ఎంట్రీ, ఎగ్జిట్‌లలో డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు**
**బాడీవార్న్ కెమెరాలతో పోలీసుల ప్రవర్తనపై నిఘా**

హైదరాబాద్: దేశంలోనే విస్తీర్ణంలో అతిపెద్ద పోలీసు కమిషనరేట్ రాచకొండలో సెంట్రల్ కమాండ్ కంట్రోల్ సెంటర్ రానుంది. నిర్భయ, ఐటీఎంఎస్, నేను సైతం కార్యక్రమాల కింద ఏర్పాటైన సుమారు లక్షకు పైగా సీసీటీవీ కెమెరాలు కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానమై ఉంటాయి. దీంతో రాచకొండలో అడుగడుగునా నిఘా ఉండనుంది. ఇప్పటికే కేంద్రం హోం శాఖకు చెందిన సేఫ్ సిటీ ప్రాజెక్ట్‌కు ప్రతిపాదనలను పంపించామని కమిషనర్ జి.సుదీర్ బాబు తెలిపారు. సుమారు 50 మంది సిబ్బంది 24/7 కంట్రోల్ సెంటర్‌లో విధుల్లో ఉంటారని, జోన్ల వారీగా ప్రత్యేక నిఘా ఉంటుందని ఇంటర్వ్యూలో ఆయన చెప్పారు. వివరాలు ఆయన మాటల్లోనే..

ఔటర్‌లో డ్రంకెన్ డ్రైవ్‌లు..

పోలీసులు, అధికారులు రోడ్ల మీద ఉంటేనే ట్రాఫిక్ నియంత్రణలో ఉంటుంది. ప్రమాదాల విశ్లేషణ, నివారణ చర్యల కోసం యాక్సిడెంట్ అనాలసిస్ ప్రివెన్షన్ టీం (ఆప్ట్)ను ఏర్పాటు చేశాం. ప్రమాదం జరిగిన వెంటనే కేసు నమోదు, దర్యాప్తులతో పాటు సమాంతరంగా ప్రమాదం జరిగిన తీరు, కారణాలను క్షేత్ర స్థాయిలో విశ్లేషించడం, పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలను సూచించడం దీని బాధ్యత. ఓఆర్ఆర్‌పై ప్రమాదాలను, వాహనాల వేగాన్ని తగ్గించేందుకు డ్రంకెన్ డ్రైవ్ (డీడీ) నిర్వహిస్తున్నాం.

3 షిఫ్ట్‌లలో సిబ్బందికి విధులు..

సిబ్బంది సంక్షేమం, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.



ఇప్పటివరకు రెండు షిఫ్ట్‌లలో విధులు నిర్వహించే పెట్రోలింగ్ సిబ్బందికి మూడు షిఫ్ట్‌లను కేటాయించాం. దీంతో 74 పెట్రోలింగ్ వాహనాల సిబ్బందిపై ఒత్తిడి తగ్గడంతో పాటు సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తారు. తగినంత స్థాయిలో నియామకాలు జరిగిన తర్వాత పోలీసు స్టేషన్లలో కూడా మూడు షిఫ్ట్‌ల విధానాన్ని అమలు చేస్తాం.

సైబర్ బాధితులకు ఊరట..

క్విక్ రెస్పాన్స్, విజుబుల్ పోలీసింగ్, సాంకేతికత.. ఈ మూడే రాచకొండ పోలీసుల ప్రాధాన్యం. దీంతోనే నేరాలు తగ్గడంతో పాటు బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది. సైబర్ నేరాలలో నిందితులను పట్టుకోవడంతో పాటు బాధితులకు ఊరట కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. గత 7 నెలల్లో రూ.15 కోట్ల సొమ్మును బాధితులకు రీఫండ్ చేశాం. పోగొట్టుకున్న సొమ్ము తిరిగి వస్తే బాధితులకు ఊరట కలగడంతో పాటు పోలీసులపై నమ్మకం పెరుగుతుంది.

పోలీసు ప్రవర్తనపై నిఘా..

ప్రజలతో ట్రాఫిక్ పోలీసులు ఎలా ప్రవర్తిస్తున్నారనేది తెలుసుకునేందుకు వంద బాడీవార్న్ కెమెరాలను కొనుగోలు చేశాం. కమిషనరేట్‌లోని 12 ఠాణాల్లోని ఎస్ఐ ర్యాంకు అధికారికి వీటిని ధరించి విధులు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేశాం.

# చాలా పకడ్బందీగా కులగణన

కరీంనగర్, నవంబర్ 01: రాష్ట్రంలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహిస్తామని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ స్పష్టం చేశారు. ఈ కులగణన సందర్భంగా తప్పుడు సమాచారం ఇచ్చినా..

తప్పుడు సమాచారం నమోదు చేసినా చర్యలు తప్పవని ఆయన ప్రజలను హెచ్చరించారు. శుక్రవారం కరీంనగర్‌లో నిరంజన్ మాట్లాడుతూ.. అన్ని కులాల సామాజిక ఆర్థిక పరిస్థితిని తెలుసుకుంటామన్నారు.

కుల గణన ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ జరిగేది కాదని ఆయన పేర్కొన్నారు. బీసీ కమిషన్ ముందు స్పష్టమైన వివరాలు ఇవ్వాలని ప్రజలుకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. అయితే సరైన నివేదిక ఇవ్వకపోతే ఆ కులమే తీవ్రంగా నష్ట పోతుందని ప్రజలకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. అలాగే కులగణన నేపథ్యంలో బీసీ కమిషన్‌కు ఆటంకాలు కలిగించ వద్దని ప్రజలకు తెలిపారు.

ఈ అంశంపై కొందరు భవిష్యత్‌లో కోర్టుకు కూడా వెళ్లే అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే ఎక్కడ తప్పు జరగకుండా.. ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా జాగ్రత్తగా పడుతున్నామన్నారు. అయితే బీసీ కమిషన్ ఏ ఒక్క పార్టీకి చెందినది కాదని ఆయన కుండ బద్దలు కొట్టారు. ఎవరికీ తాము భయపడమన్నారు. న్యాయస్థానాల పట్ల తమకు గౌరవం ఉందని చెప్పారు. న్యాయస్థానాల ఆదేశాలను తాము తప్పక పాటిస్తామని తెలిపారు. ఈ కులగణనతో బీసీలే కాదు.. ఎవరి లెక్క ఎంతో తెలిసిపోతుందన్నారు. ఇక సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీ ఇంకా బీసీ కమిషన్‌కు చేరలేదని తెలిపారు. వివిధ కులాలను వేరే గ్రూపుల్లోకి మార్చాలని పలువురు కోరుతున్నారని.. ఈ అంశంపై త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని చెప్పారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తొలినాళ్లలో నాటి కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఎక్కడ ఉందో తెలియదని వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు ఏమయ్యాయో ఆ దేవుడికే తెలుసునన్నారు. కానీ తాము అలాంటి తప్పు ముమ్మాటికి



చేయమని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ స్పష్టం చేశారు.

రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం నవంబర్ 6వ తేదీ నుంచి కులగణన చేపట్టనుంది. ఇది నవంబర్ 30వ తేదీతో ముగియనుంది. అయితే కులగణనపై పార్టీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం గాంధీ భవన్‌లో సమావేశమయ్యారు. నవంబర్ నెలాఖరుకు ఈ కులగణన పూర్తి చేసి.. స్థానిక సంస్థలకు వెళ్దామని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. అలాగే ఈ కులగణన అనేది ఎక్స్ రే మాత్రమే కాదని.. హెల్త్ చెకప్ లాంటిందని కూడా సీఎం రేవంత్ అభివర్ణించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణన చేపడతామని ప్రకటించిన సంగతి తెలిసిందే. మరోవైపు దేశంలో తొలిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టనున్నారు.

కులగణనలో ఏమేం అడుగుతారంటే:

మీ కుటుంబ సభ్యుల్లో ఎవరైనా రాజకీయ పదవులు పొందారా?, ప్రజా ప్రతినిధిగా ఎన్నికయ్యారా?, మీకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా? ఎలాంటి ఉపాధి పొందుతున్నారు?, భూమి ఉందా?, ఏడాదికి కుటుంబ ఆదాయం ఎంత వస్తుంది? తదితర వివరాలన్నీ సేకరించనున్నారని సమాచారం.

# నాగార్జునసాగర్‌లో స్టార్ హోటల్ నిర్మిస్తున్నాం

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ బుద్ధవనం ను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు మంత్రి జూపల్లి అన్నారు. పర్యాటక, ఆధ్యాత్మిక డెస్టినేషన్ సెంటర్?గా తీర్చిదిద్దుతామని తెలిపారు.

నాగార్జునసాగర్ బుద్ధ వనాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు . స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి కలిసి నాగార్జున సాగర్?లోని హిల్ కాలనీలో ఉన్న బుద్ధవనంలోని వ్యూ పాయింట్ యోగా ధ్యాన కేంద్రాన్ని మంత్రి జూపల్లి సందర్శించారు. నాగార్జునసాగర్, బుద్ధవనం పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంలో స్టార్ హోటల్ నిర్మాణంతో పాటు.. వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనం పరిసర ప్రాంతాలను శ్రీ రామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కమలేష్ డి.పటేల్ (దాజి )తో కలిసి పరిశీలించారు. ముందుగా విజయ విహార్‌లో బుద్ధవనం లే అవుట్ ,విజయ విహార్ లేఔట్లను పరిశీలించారు. మొత్తం 270 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న బుధవనంలో ఉన్న విశేషాలను రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి .ప్రకాష్ రెడ్డి , బుద్ధవనం కన్సల్టెంట్ శివనాగిరెడ్డిలు మంత్రికి, దాజికి వివరించారు.నాగార్జునసాగర్ ,బుద్ధ వనానికి ఆసియా ఖండంలోని పలు దేశాల నుంచి బౌద్ధులు ఇక్కడికి వస్తారని ,ప్రత్యేకించి శ్రీలంక, ఇతర ఆసియా ఖండాల నుంచి ఎక్కువ మంది వస్తారని ,వారికి అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించాల్సి ఉందన్నారు. అప్పుడు ఇంకా ఇతర దేశాల నుంచి సైతం బౌద్ధులు ఇక్కడికి వచ్చేందుకు అవకాశం ఉందని మంత్రి అన్నారు. బుద్ధవనం పరిసర ప్రాంతాలతో పాటు, విజయ విహార్‌లో ఉన్న స్థలం వివరాలు, అలాగే నాగార్జునసాగర్ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములపై సర్వే నిర్వహించి వివరాలు సమర్పించాలని ఈ సందర్భంగా మంత్రి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఆదేశించారు. అనంతరం మంత్రి, దాజితో కలిసి బుద్ధవనం పక్కన ఉన్న విపస్యన ధ్యాన కేంద్రం పరిసర ప్రాంతాలను, ఇతర ప్రదేశాలను పరిశీలించారు. ఆ తర్వాత స్థానిక ఎమ్మెల్యే జయవీర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ...



నాగార్జున సాగర్ ను అభివృద్ధి చేసేందుకు, ప్రత్యేకించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు పర్యాటక శాఖ తరపున చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుద్ధవనం చూడడానికి ప్రపంచంలోని ఇతర దేశాల నుంచి ఆసియా దేశాల నుంచి ఎంతోమంది భౌద్ధులు ,ఇతరులు వస్తున్నారన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో భాగంగా సౌకర్యాలను కల్పించేందుకు, ముఖ్యంగా బుద్ధవనం పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో స్టార్ హోటల్ నిర్మాణం, నాగార్జున సాగర్ రిజర్వాయర్‌లో వాటర్ స్పోర్ట్స్‌ను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ సమీపంలో ఉన్న రామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దాజితో కలిసి సందర్శించినట్లు తెలిపారు. స్టార్ హోటల్, వాటర్ స్పోర్ట్స్ తో పాటు, ఈ ప్రాంతంలో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా కాటేజీల నిర్మాణాన్ని చేపట్టనున్నామని, నాగార్జునసాగర్ తో పాటు, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నూటికి నూరు శాతం పెద్ద ఎత్తున టూరిజాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి వెల్లడించారు. అంతకుముందు విజయ్ విహార్ లో స్థానిక ఎమ్మెల్యే జయవీర్ మాట్లాడుతూ, నాగార్జునసాగర్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని, ప్రత్యేకంగా కృష్ణా నది సమీపంలో ఉండటం ,కొండలు ,ఇక్కడ పరిసరాలు ,బుద్ధవనం పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి ఆస్కారం ఉందన్నారు .రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎం డి ప్రకాష్ రెడ్డి, ఓఎస్ డి. సుధన్ రెడ్డి, బుద్ధిష్ట్ కన్సల్టెంట్ శివనాగిరెడ్డి, బుద్ధవనం డిజైనర్, ఇంచార్జ్ శ్యాంసుందర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తదితరులు ఉన్నారు. అనంతరం మంత్రి బుద్ధవనం సందర్శించారు. బుద్దిస్ట్ కన్సల్టెంట్ శివ నాగిరెడ్డి బుద్ధవనం విశేశాలను మంత్రికి వివరించారు.

# బీఆర్ఎస్ హయాంలో విద్య వ్యవస్థ నాశనమైంది..

## మంత్రి సీతక్క విసుర్లు

హైదరాబాద్: బీఆర్ఎస్ హయాంలో విద్య వ్యవస్థ నాశనమైందని పంచాయతీరాజ్ గిరిజన అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క విమర్శలు చేశారు.

విద్యా శాఖకు కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. విద్యార్థుల బాధలు తెలిసిన రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు. అందుకే ఎన్నడు లేని విధంగా హాస్టల్, గురుకుల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ 40శాతం పెంచారని గుర్తుచేశారు. ఇవాళ(శుక్రవారం) తెలంగాణ సచివాలయంలో మంత్రి సీతక్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు 40శాతం చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. డైట్ చార్జీలు ఏడేళ్లుగా, కాస్మోటిక్ చార్జీలు గత 16 సంవత్సరాలుగా పెరగలేదని అన్నారు. ఏడు సంవత్సరాల క్రితం డైట్ చార్జీలు కొంచెం పెంచి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుందని మంత్రి సీతక్క మండిపడ్డారు. ఏడేళ్లుగా ధరలు విపరీతంగా పెరిగాయని.. అందుకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ ఛార్జీలు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోవడంతో పిల్లలు అర్ధాకలితో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు కేసీఆర్ అధికారంలో ఉండి టాయిలెట్స్ కట్టలేదని..తాగునీరు, మౌలిక



వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. ఈ సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన కోసం ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి సీతక్క అన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ది జరగనుందని వివరించారు.పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టాలని పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు. ఇక హాస్టల్ విద్యార్థులు అర్థాకలితో అవస్థలు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. పెంచిన చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లది, హాస్టల్ సిబ్బందిది అని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

# మద్యం అమ్మకాల్లో తెలంగాణ టాప్, రెండో స్థానంలో ఏపీ

హైదరాబాద్ : మద్యం అమ్మకాల్లో తెలంగాణ టాప్‌గా నిలిచింది. రాష్ట్రంలో ప్రతిరోజూ లక్షలాది లీటర్ల మద్యం విక్రయాలు సాగుతున్నాయి. దక్షిణ భారతదేశంలో మద్యం అమ్మకాల్లో తెలంగాణ మొదటి స్థానంలో నిలిస్తే, ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచింది. తెలంగాణలో గత ఏడాది సగటున ఒక్కొక్కరు రూ.1,623 మద్యం కోసం ఖర్చు చేయగా%ా% ఏపీలో రూ.1,306 ఖర్చు చేసినట్లు ఢిల్లీలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ పాలసీ (ఎన్ఐపీఎఫ్‌పీ) అంచనా వేసింది. పంజాబ్‌లో రూ.1,245, ఛత్తీస్‌గఢ్‌లో రూ.1,227 చొప్పున ఒక్కో వ్యక్తి ఖర్చు చేశారు. పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, త్రిపుర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని వ్యక్తులు మద్యం కోసం తక్కువ ఖర్చు చేస్తున్నారు. తెలంగాణలో 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. మరో వెయ్యి వరకు బార్లు, పబ్స్ ఉన్నాయి. ఇటీవల దసరా సందర్భంగా దాదాపు రూ.1,000 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. 11 లక్షల కేసుల మద్యం, 18 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరిగినట్లు అంచనా. దక్షిణాదిన తెలంగాణలోనే



బీర్ల విక్రయాలు అత్యధికంగా అమ్ముడవుతున్నాయని సర్వేలో వెల్లడైంది. ఏప్రిల్ నుంచి అక్టోబర్ మధ్య బీర్లు తాగిన వారి సంఖ్య 302.84 లక్షలు అని వెల్లడైంది. ఏపీలో 169 లక్షల బీర్లు అమ్ముడయ్యాయి. మద్యం వల్ల తెలంగాణలో ఖజానాకు భారీగా ఆదాయం వచ్చింది.

# మహారాష్ట్ర ఎన్నికల బరిలో 7,994 మంది అభ్యర్థులు

ముంబయి: నవంబర్ 20న జరగనున్న మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల పర్వం ఇటీవల ముగిసిన సంగతి తెలిసిందే. కాగా 288 అసెంబ్లీ స్థానాల్లో పోటీపడేందుకు మొత్తం 7,994 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో దిగినట్లుగా ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. వారిలో 921 మంది నామినేషన్ల పేపర్లను అధికారులు తిరస్కరించినట్లుగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఎన్నికలకు అభ్యర్థుల నామినేషన్ దాఖలు ప్రక్రియ అక్టోబర్ 22న ప్రారంభమై 29తో ముగిసింది. అక్టోబర్ 30న నామినేషన్ పత్రాల పరిశీలన పూర్తయ్యింది. అభ్యర్థిత్వాల ఉపసంహరణకు నవంబర్ 4 చివరి తేదీ. 288 మంది శాసనసభ్యులున్న మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ప్రస్తుతం భాజపా, శివసేన, ఎన్సీపీలతో కూడిన మహాయుతి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించి మళ్లీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్, ఎన్సీపీ (ఎస్పీ), శివసేన (యూబీటీ)లతో కూడిన ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి ముమ్మరంగా ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో మొత్తం 9.7 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.




అయితే, ఇందులో తొలి ఓటర్లు కేవలం 2శాతం మాత్రమే కావడం గమనార్హం. మొత్తం ఓటర్లలో 5 కోట్ల మందికి పైగాపురుషులు కాగా. 4.6 కోట్ల మంది మహిళలు ఉన్నారు. 18-19 ఏళ్ల వయసు గల తొలి ఓటర్లు 22.22 లక్షల మంది అని ఈసీ తెలిపింది. ఇక, శతాధిక వృద్ధులు 21,089 మంది ఉన్నారని పేర్కొంది. 2019 నాటి ఎన్నికలతో పోలిస్తే రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య దాదాపు 72లక్షలకు పెరిగింది.

# బీసీల సంఖ్య తేలుస్తాం

**- న్యాయస్థానాల తీర్పులకనుగుణంగానే కులగణన నివేదిక**

**- మెదక్, సిద్దిపేట కలెక్టర్ల తీరు ఆక్షేపణీయం**

**- సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలో బీసీ కమిషన్ బహిరంగ విచారణ : చైర్మెన్ నిరంజన్**

మెదక్: సమాజంలో సామాజిక పరిస్థితుల్ని తెలుసుకోవడానికి, బీసీల సంఖ్యను తేల్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఓ యజ్ఞంలా భావించి తీసుకున్న నిర్ణయమే 'బీసీ కుల గణన' అని బీసీ కమిషన్ చైర్మెన్ జి.నిరంజన్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్లను ఖరారు చేసే అంశంపై 'బహిరంగ విచారణ' నిర్వహించారు. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లోని వివిధ బీసీ కులాలకు చెందిన ప్రతినిధులు, సంఘాల నాయకులు తమ కుల సమస్యలు, రాజకీయ, ఆర్థిక, సామాజిక స్థితిగతులు, వివక్ష వంటి అంశాలపై అఫిడవిట్స్ సమర్పిస్తూ కమిషన్‌కు పలు సూచనలు, ప్రతిపాదనలు చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యం అనే డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం బీసీ కుల గణన చేయాలని నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇప్పటికే బీసీల్లో ఏ,బీ,సీ,డీలున్నాయని, అయితే కులాల వారీగా రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ ప్రధానంగా ముందుకొస్తుందన్నారు. పిచ్చకుంట్ల, దొమ్మర వంటి కులాలు వంశరాజులుగా, గడవంశీయులుగా పేర్లు మార్చుకున్న విషయాల్ని గుర్తు చేశారు. తమ్మరి కులంలో శూద్ర అనే పదం




ఉన్నందున సామాజికంగా వివక్షకు గురవుతున్నట్టు ఆ కుల ప్రతినిధులు తమ దృష్టికి తెచ్చారని తెలిపారు. బీసీలు, ఉప కులాలు సైతం వివక్షకు గురవుతున్నందున బీసీ అట్రాసిటీ చట్టాన్ని తేవాలని కూడా ఆ సామాజిక తరగతిల్లో బలమైన డిమాండ్‌గా వినిపిస్తోందన్నారు. లోధి కులానికి బీసీ సర్టిఫికెట్స్ జారీ చేయట్లేదన్నారు. ఆరె కటికలు తమను బీసీ-బీ నుంచి ఎస్సీల్లో కలపాలని ఎప్పటి నుంచో కోరుతున్నారని తెలిపారు. బహిరంగ విచారణతో పాటు నవంబర్ 6 నుంచి నిర్వహించనున్న ఇంటింటి సమగ్ర సర్వేలో వచ్చిన సమాచారాన్ని బట్టి రాష్ట్రంలో బీసీల్లోని ఏ ఏ కులంలో ఎంత జనాభా ఉన్నది, వారి ఆర్థిక, సామాజిక, రాజకీయ, ఉద్యోగ, ఉపాధి ఇతర అన్ని అంశాలకు సంబంధించిన సమగ్ర వివరాలు తేలుతాయన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులకు అనుగుణంగా సమగ్రమైన నివేదికను సమర్పి స్తామన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు కల్పించే రిజర్వేషన్ల విషయంలో దామాషా పద్ధతిన ఏ కులానికి ఎంత ప్రాతినిధ్యం ఉండాలనే విషయాల్ని సూచించడంలో బీసీ కమిషన్ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని తేల్చిచెప్పారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ కమిషన్

## గడువు మరోసారి పొడిగింపు?

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో కమిషన్‌ను నియమించింది. దీనిపై వంద రోజుల్లో విచారణ పూర్తి చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అందుకు అనుగుణంగా జస్టిస్ పీసీ ఘోష్ విచారణ కొనసాగిస్తున్నారు. కాగా, మొదటి వంద



రోజుల గడువు జూన్ నెలాఖరుతో పూర్తయింది. దీనిపై విచారణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రెండుసార్లు రెండు నెలల చొప్పున కమిషన్ గడువును పొడిగించింది. ప్రభుత్వం పొడిగించిన గడువు నేటితో పూర్తికానుంది. అయితే, జస్టిస్ పీసీఘోష్ కమిషన్ విచారణ ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఇంజినీర్లు, విశ్రాంత ఇంజినీర్లకు సంబంధించిన క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తయింది. ఐఏఎస్ అధికారులు, మాజీ ఐఏఎస్ అధికారులను కమిషన్ విచారించాల్సి ఉంది. విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, కాగ్ నివేదికల ఆధారంగా ఇతర అంశాలపైనా విచారణ జరపాల్సి ఉంది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత అప్పటి ప్రభుత్వపెద్దలను కూడా దర్యాప్తు చేసేందుకు కమిషన్ సిద్ధమవుతోంది. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీఘోష్ కమిషన్ గడువును మరోసారి పొడిగించనుంది. సంబంధిత దస్త్రం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. మరో రెండు నెలలపాటు పొడిగింపు ఇస్తూ ఇవాళో.. రేపో ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశం ఉంది.

# కులగణనకు ఉపాధ్యాయుల సంపూర్ణ సహకారం

**- చారిత్రక బాధ్యతలో వారిని భాగస్వామ్యం చేస్తున్నాం**

**- సర్వే కోసం ఉపాధ్యాయ సంఘాల సూచనలు ఆచరణలో పెడతాం: ఉప ముఖ్యమంత్రి భట్టి**

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం వచ్చేనెల ఆరో తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే కులగణన సర్వేకు ఉపాధ్యాయ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన విజ్ఞప్తికి ఓకే చెప్పారు. హైదరాబాద్ లోని సచివాలయంలో ఉపాధ్యాయ సంఘాలతో భట్టి విక్రమార్క సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకుల అభిప్రాయాలను వారు తెలుసుకున్నారు. కుల గణన సర్వే, రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనను భట్టి వారికి వివరించారు. చారిత్రాత్మక కుల గణన సర్వేలో ఉపాధ్యాయులను భాగస్వాములను చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించిందని అన్నారు. ఎన్నికల హామీల అమల్లో భాగంగా కులగణన చేపట్టాలని నిర్ణయించామని వివరించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ఉపాధ్యాయులను భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ నిర్ణయించిందని చెప్పారు. ఉపాధ్యాయుల ఆలోచనలను తెలుసుకోవడం కోసమే ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. సామాజిక స్పృహ కలిగిన వారు, గురుతర బాధ్యత ఎరిగిన వారు ఉపాధ్యాయులని వివరించారు. ఉపాధ్యాయ సంఘాల నేతలు కోరినట్టు ఉదయం వేళల్లో సర్వే నిర్వహించడం, వచ్చేనెల తొమ్మిది నుంచి 15 వరకు వరుస సెలవుల మధ్య సర్వే చేపట్టడం, సెలవు రోజుల్లో సర్వే విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు పరిహారంతో కూడిన సెలవులు (సీసీఎల్) మంజూరు చేయడం, సర్వేకు సంబంధించి సమాజంలో విస్తృత ప్రచారం చేయాలని ఇచ్చిన సూచనలన్నింటినీ ఆచరణలో పెడతామని చెప్పారు. సర్వే విధుల్లోకి వెళ్లే ఉపాధ్యాయ, ఉద్యోగ లోకానికి సమాజం పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతుందన్నారు. అద్భుతమైన సమాజాన్ని రాష్ట్రంలో నిర్మించేందుకు ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నడవాలని కోరారు. సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, ఉపాధి రంగాల్లో ఎవరెవరు ఎక్కడెక్కడ ఏ స్థాయిలో ఉన్నారో తెలుసుకునేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని అన్నారు. సర్వేలో పాల్గొనే ఉపాధ్యాయులకు సీసీఎల్ పరిహారంతో కూడిన సెలవును మంజూరు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె జంగయ్య కోరారు. ఉపాధ్యాయులు అయితేనే సర్వే బాగా చేస్తారన్న నమ్మకం తమపై ఉంచినందుకు ప్రభుత్వానికి



ధన్యవాదాలు అని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి అన్నారు. గతంలో తాము చేపట్టిన సకల జనుల సర్వే ఎటు పోయిందో ఎవరికి తెలియదని, ప్రస్తుత ప్రభుత్వం కోరుకున్న విధంగా సర్వే చేయడానికి ఉపాధ్యాయ లోకం సంపూర్ణంగా సిద్ధంగా ఉందని టీఎస్‌పీటీఏ అధ్యక్షుడు షౌకత్‌అలీ చెప్పారు. సర్వేలో పాల్గొనే ఉపాధ్యాయులకు స్పెషల్ సీఎల్‌తోపాటు ఇన్సెంటివ్ ఇవ్వాలని డీటీఎఫ్ అధ్యక్షుడు లింగారెడ్డి కోరారు. సమావేశాలకు ఆహ్వానిస్తున్నందుకు ప్రభుత్వానికి ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రవి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలు, జన గణన వంటి కీలక కార్యక్రమాలు ఉపాధ్యాయులు లేకుండా పూర్తి కావనీ, కుల గణన సర్వేలోనూ సంపూర్ణంగా సహకరిస్తామని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి వివరించారు. కులగణనను చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామని బీసీటీఏ రాష్ట్ర అధ్యక్షులు కె కృష్ణుడు చెప్పారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసేవి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి సందర్భంలోనూ తమను పిలిపించి మాట్లాడుకుని మా అభిప్రాయాలు తెలుసుకుంటోందని టీఎస్ఎంఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బి కొండయ్య అన్నారు. ఎవరి జనాభా ఎంత ఉందో, ఎక్కడ ఉన్నారో సరిగా లెక్కలు లేవనీ, కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన ద్వారా సామాజిక, ఆర్థిక, రాజకీయ వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నం చేయడం సంతోషకరమైన విషయమని ఎస్సీ, ఎస్టీ ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు జాజుల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరామ్, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంతోపాటు 13 ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని తమ అభిప్రాయాలు చెప్పారు. టీఎస్‌జీహెచ్ఎంఏ అధ్యక్షుడు పి రాజభాను చంద్రప్రకాశ్, టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్, పీఆర్టీయూ తెలంగాణ ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయం

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి**

గణపురం: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడమే తన ధ్యేయమని వరంగల్-నల్లగొండ-ఖమ్మం ఉపాధ్యాయ టీఎస్ యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని మోడల్ స్కూల్, కేజీబీవీ, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయులను కలిసి తనకు ఓటు వేసి ఆదరించాలని అభ్యర్థించారు. అలాగే భూపాలపల్లి మండలంలోని ఎస్ఎం కొత్తపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని విద్యావ్యవస్థ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆరేండ్లుగా నిరంతరం ప్రభుత్వంతో పోరాడి సాధించానని అన్నారు. మరోసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే మరింత శ్రమించి ఉపాధ్యాయుల పక్షాన పోరాడుతానని హామీ ఇచ్చారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉంటే ఒక్క డీఏ ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులను నిరాశకు గురిచేసిందని అన్నారు. మిగతా డీఏలు, పీఆర్సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. జీఓ 317తో స్థానికత కోల్పోయిన



ఉపాధ్యాయులను తిరిగి స్వంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు నక్క తిరుపతి, శనిగరపు రమేష్, రాష్ట్ర కార్యదర్శి రంజిత్, మండల అధ్యక్ష కార్యదర్శులు గోసుకుల వీరన్న, పరికి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు తోట రమ, జిల్లా నాయకులు రాజేందర్, రామయ్య, కన్నయ్య, కుమారస్వామి, రఫీ పాషా, రఘుపతిరెడ్డి, గొప్ప సమ్మారావు ఉన్నారు.

# 4న సర్పంచుల నిరసనకు అనుమతివ్వండి

**- డీజీపీకి తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ వినతి**

హైదరాబాద్: హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పెద్దమ్మగుడి వద్ద తాము తలపెట్టిన నిరసన కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని రాష్ట్ర డీజీపీని తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ కోరింది. హైదరాబాద్‌లో ఈ మేరకు డీజీపీ జితేందర్‌కు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వియాదయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి రాపాక నాగయ్య వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్‌లో 163 బీఎన్ఎస్ఎస్( 144 సెక్షన్)ను వెంటనే తొలగించాలని విన్నవించారు. సర్పంచులకు ప్రభుత్వం ద్వారా పెండింగ్ నిధులు రావాల్సి ఉందనీ, అనేక సార్లు విన్నవించినా రాష్ట్ర సర్కారు నుంచి స్పష్టమైన ప్రకటన రాలేదని తెలిపారు. ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తనీయకుండా శాంతియుత మార్గంలో నిరసన తెలుపుతామని తెలిపారు. మానవ హక్కులను భంగం కలిగించేలా ఉన్న సెక్షన్ 114 ఎత్తేయాలని కోరారు. తమ నిరసనకు అనుమతివ్వాలని విన్నవించారు.




# శంషాబాద్ ఎయిర్ పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టివేత

శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాయ విమానాశ్రయంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో శంషాబాద్ లో డ్రగ్స్, గోల్డ్ విపరీతంగా ఇతర దేశాల నుంచి భారతదేశానికి తీసుకున్నారు. ఈ నేపథ్యంలోనే కస్టమ్స్ లేదా డీఆర్ఐ అధికారులు చేపడుతున్నటువంటి తనిఖీలలో వారు పట్టుబడుతున్నారు. కొంత మంది చాకచక్యంగా ఎస్కేప్ కూడా అవుతున్నారు.

శంషాబాద్ ఎయిర్ పోర్టులో తాజాగా బ్యాంకాకు నుంచి వచ్చిన ఇద్దరూ ప్రయాణికులను డీఆర్ఐ అధికారులు తనిఖీ చేశారు. అందులో ఓ వ్యక్తి వద్ద 13 హైడ్రోఫోనిక్ డ్రగ్స్ ను పట్టుకున్నారు. ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసిన అధికారులు ఓ వ్యక్తిని అరెస్ట్ చేయగా.. మరోవ్యక్తిని అవిచారిస్తున్నారు. సీజ్ చేసిన నిషేదిత పదార్థం యొక్క విలువ సుమారు రూ.13కోట్లు ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఇతర దేశాల నుంచి వచ్చే వారి పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని



డీఆర్ఐ అధికారులు సిబ్బందికి సూచించారు.

# ప్రాణాలు తీస్తున్న స్ట్రీట్ ఫుడ్...

హైదరాబాద్: ఆఫీస్ వర్క్ అయిపోయిన తర్వాత లేదంటే.. కాలేజ్ నుంచి ఇంటికి వెళ్లేప్పుడు ఫ్రెండ్స్తో బయటకెళ్లి సాయంత్రం స్ట్రీట్ ఫుడ్ ఎంజాయ్ చేస్తే.. ఉన్న బాధలు మరిచి కబుర్లు చెప్పుకుని హాయిగా రోజుని ముగించొచ్చు. లేదంటే రోడ్డుపై వెళ్తున్నప్పుడు వచ్చే ఘుమఘుమలు కూడా టెంప్ట్ చేస్తూ ఉంటాయి. ఇలా స్ట్రీట్ ఫుడ్కి మంచి డిమాండ్ ఉంది. హైదరాబాద్లో కూడా చాలా ఫేమస్ అయిన స్ట్రీట్ ఫుడ్స్ ఉంటాయి. వీటిని కూడా చాలామంది ఇష్టంగా తింటూ ఉంటారు. అయితే ఈ మధ్య వస్తోన్న కొన్నివార్తలు స్ట్రీట్ ఫుడ్ జోలికి పోకుండా చేస్తున్నాయి బంజారాహిల్స్లో మోమోలు తిని ఓ యువతి మృతి చెందిన ఘటన అందరినీ షాక్కు గురిచేసింది. మరో 20మంది ఈ మోమోస్ తిని అస్వస్థతకు గురయ్యారు. స్ట్రీట్ సైడ్ దొరికి ఈ మోమోస్ను తిని ఇంతమంది సిక్ అవ్వడంతో అధికారులు రంగంలోకి దిగారు. అయితే మోమోస్తో ఇచ్చే చట్నీ, మయోనైజ్ వల్లే ఇది జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. అలాగే ఇటీవల షవర్మాపై కూడా ఈ తరహా వార్తలు వచ్చాయి. అల్వాల్లోని ఓ చోట షవర్మా తిన్న కొందరు హాస్పటల్ బారిన పడ్డారు. షవర్మ తినేందుకు ఇచ్చే మయోనైజ్ కలుషితమైనట్లు గుర్తించారు. ఈ రెండిటీలో కామన్గా ఉంది మయోనైజ్. ఈ మధ్య దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు, కంప్లైయింట్స్ వస్తున్నాయి. అందుకే దీనిని నిషేదించాలని జీహెచ్ఎంసీ సలహా ఇచ్చింది. ఈ కలుషిత మయోనైజ్ని మోమోస్, షవర్మాల్లో మాత్రమే అనుకుంటే పొరపాటే. దీనిని మండి బిర్యానీల్లో, కబాబ్స్లో, పిజ్జాలు, బర్గర్లు, శాండ్విచ్లు వంటి ఇతర ఆహార పదార్థాల్లో కూడా దీనిని వినియోగిస్తారు. అందుకే స్ట్రీట్ ఫుడ్ తినేప్పుడు జాగ్రత్త ఉండాలని సూచిస్తున్నారు ఆహారం నిపుణులు. వెజ్ మయోనైజ్ ధర ఎక్కువగా ఉండడంతో.. ఎగ్ మయోనైజ్ను తేలికగా తయారు చేసుకుంటున్నారు. నిమ్మరసం, నూనె, ఉప్పు, పచ్చసొనను కూడా ఉపయోగించి ఎగ్ మయోనైజ్ తయారు చేస్తున్నారు. వీటిని తయారు చేసేప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల వాటిలో బాక్టీరియా ఎక్కువైపోతుంది. అంతేకాకుండా చేతులు కడుక్కోకుండా అశుభ్రంగా చేయడం వల్ల వీటి ప్రభావం మరింత ఎక్కువైపోతున్నట్లు గుర్తించారు. అలా చేసిన మయోనైజ్ను ఎక్కువ రోజులు ఉపయోగించడం వల్ల కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అలాగే వెజ్ తినేవారికి కూడా ఇది అంత మంచిది కాదు. నాసిరకం, కలుషితమైన మయోనైజ్ను తీసుకుంటే వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇవి తిన్నవారికి బ్లడ్ టెస్ట్ చేస్తే హానికరమైన సాల్మనెల్లా బ్యాక్టీరియా ఉన్నట్లు గుర్తించారు. కాబట్టి స్ట్రీట్ ఫుడ్స్ తీసుకునే సమయంలో కచ్చితంగా జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ మీరు తినాలనుకుంటే వాటిని ఇంట్లోనే తయారు చేసుకుని తింటే మంచిదంటున్నారు.

# 48 గంటలు గడిచేది ఎలా...

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. దీపావళి సందర్భంగా ఏటా కాలుష్యం పెరుగుతుంది. ఈ ఏడాది దీపావళికి ముందే పరిస్థితి దారుణంగా తయారైంది. దేశ రాజధాని ఢిల్లీ కాలుష్యపు కోరల్లో విలవిలలాడుతోంది. ఊపిరి పీల్చుకోడడానికి కూడా ప్రజలు ఇబ్బంది దుతున్నారు. ఏటా శీతాకాలంలో ఈ సమస్య అక్కడి ప్రజలను ఇబ్బంది పెడుతోంది. ఏటా దీపావళి నుంచి సమస్య మొదలవుతుంది. కానీ, ఈ ఏడాది దీపావళికి ముందు నుంచే ఢిల్లీ వాసులు ఊపిరి తీసుకోలేకపోతున్నారు. పొరుగున ఉన్న హర్యానా, పంజాబ్లో రైతులు పంట వ్యార్థాలను కాలుస్తున్నారు. పంట వ్యర్థాలకు నిప్పు పెట్టొద్దని సుప్రీం కోర్టు ఆదేశించిన అక్కడి ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోవడం లేదు. దీంతో ఈ రెండు రాష్ట్రాల్లోని పొగ? ఢిల్లీని కమ్మేస్తోంది. గాలిని కలుషితం చేస్తోంది. దీంతో ఇప్పటికే ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ప్రమాదకర స్థాయికి చేరుకుంది. మరోవైపు దీపావళి సందర్భంగా టపాసులు కాల్చొద్దని ప్రభుత్వం ఆదేశించింది. ఈమేరకు టాపాసుల విక్రయాలపై నిషేధం విధించింది.దీపావళి అంటే.. అందరూ సంబరపడతారు. కానీ దీపావళి అంటే ఢిల్లీ వాసులు భయపడుతున్నారు. పండుగ సందర్భంగా కాల్చే టపాసులతో గాలి నాణ్యత పడిపోతోంది. ఊపిరి పీల్చలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ ఏడాది దీపావళికి ముందే ఢిలీలో కాలుష్యం విషం కక్కుతోంది. తాజాగా దీపావళి పండుగ సందడి మొదలైంది. ఈ నేపథ్యంలో రాబోయే 48 గంటలు చాలా కీలకమని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. ఢిల్లీలో బాణాసంచ కాల్చడంపై నిషేధం ఉన్నా.. కొన్ని ప్రాంతాల్లో టాపసులు కాలుస్తారు. ఇక పొరుగున్న ఉన్న హర్యానా, పంజాబ్లో బాణాసంచ కాల్చడంపై నిషేధం లేదు. అక్కడ కాల్చడం వలన వెలువడే పొగ, రాసాయనాలతో కలుషితమైన గాలి ఢిల్లీవైపు వెళ్తుంది. దీంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుందని ఆందోళనవ యక్తం చేస్తున్నారు. కాలుష్యానికి తోడు పొగమంచు కూడా ఢిల్లీ వసులను ఇబ్బంది పెడుతోంది. ఇప్పటికే గాలి నాణ్యత 300 దాటుతోంది. ఉదయం ఏక్యూ 274గా నమోదైంది. దీపావలి నేపథ్యంలో ఢిల్లీలో గాలి నాణ్యత రాబోయే మూడు రోజుల్లో 400 దాటే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు.ఒకవైపు పొగ మంచు.. మరోవైపు పొరుగు రాష్ట్రాల నుంచి వస్తున్న విషపూరిత గాలి. ఇక రాష్ట్రంలోని వాహనాల నుంచి వెలువడే పొగ కాలుష్యాన్ని మరింత పెంచుతోంది. వీటికి దీపావళి టపాసుల గాలి, పొగ తోడైతే పరిస్థితి చేయి దాటిపోతుందని అంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గ్రేప్?1, గ్రూప్?2 నిబంధనలు అమలు చేస్తోంది. సోమవారం వీచిన ఆగ్నేయ గాలుల కారణంగా కాలుష్యం కాస్త తగ్గింది. అయితే దీపావళే.. ఢిల్లీ వసులను భయపెడుతోంది.

# వీసా లేకుండా రష్యా టూర్...

మాస్కో: భారత్ నుంచి ఏటా వందల మంది రష్యాకు వెళ్తుంటారు. మన దేశం నుంచి రష్యాకు వెళ్లడానికి వీసా తప్పనిసరి. వచ్చే ఏడాది నుంచి వీసా లేకున్నా భారతీయులు రష్యా వెళ్లొచ్చు వీసా.. ఏ దేశ పౌరులైనా తమ దేశం నుంచి మరో దేశానికి వెళ్తున్నప్పుడు వీసా తప్పనిసరి.మన దేశం నుంచి ఏటా వేల మంది విదేశాలకు వెళుతున్నారు. వ్యాపారాల నిమిత్తం కొందరు వెళితే.. ఉపాధి, ఉద్యోగాల కోసం కొందరు. ఉన్నత చదువుల కోసం మరికొందరు.. ఇక సందర్శన కోసం చాలా మంది వెళ్లొస్తున్నారు. అయితే వీరందరికీ వీసా తప్పనిసరగిగా ఉండాలి. అయితే తమ దేశ పర్యాటక ఆదాయాన్ని పెంచుకునేందుకు ఇటీవల కొన్ని దేశాలు వీసా లేకపోయినా అనుమతి ఇస్తున్నాయి.ఈ జాబితాలో శ్రీలంక, సింగపూర్, థాయ్లాండ్, మాల్దీవులు తదితర దేశాలు ఉన్నాయి. కొన్ని దేశాదు మాత్రం కొన్ని దేశాల పౌరులకే అనుమతి ఇస్తున్నాయి. ఇలా భారతీయులకు ఇప్పటి వరకు ప్రపంచంలో 12 దేశాల్లో వీసా లేకుండా వెళ్లే అవకాశం ఉంది. తాజాగా ఈ జాబితాలో రష్యా కూడా చేరబోతోంది. ఆయా దేశాల మధ్య ఉన్న సంబంధాలు, పర్యాటక ఆదాయం పెంపు కోసం ఇలా వీసా లేకపోయినా అనుమతి ఇస్తున్నాయి. తాజాగా బారతీయ పర్యాటకులను ఆకర్షించేందుకు రష్యా కూడా వీసా రహిత పర్యటనలకు అనుమతి ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తోంది.ఈమేరకు ఒప్పందాలు కీలక దశల్లో ఉన్నట్లు తెలిసింది.వచ్చే ఏడాది నుంచి భారతీయులకు వీసా లేకపోయిరా పర్యటించే అవకాశం కల్పించాలని రష్యా భావిస్తోంది. స్ప్రింగ్ జీసన్ నుంచి వీసా ఫ్రీ సదుపాయం అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉన్నట్లు రష్యా ఉన్నతాధికారులు ధ్రువీకరించారు. ఈ ఒప్పందానికి సంబంధించి పురోగతి కనిపిస్తోంది. దీంతో రష్యాలో పర్యటించే భారతీయ పర్యాటకులు గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నట్లు మాస్కో సిటీ టూరిజం కమిటీ చైర్మన్ ఎవ్జీనీ కోజ్లోవ్ తెలిపారు. భారత్, రష్యాకు పర్యాటకంగా కీలక మార్కెట్. ఈ ఏడాది గడిచిన ఆరునెలల్లోనే 28,500 మంది భారతీయులు మాస్కోలో పర్యటించారు. గతేడాది ఇదే సమయంలో రష్యాలో పర్యటించిన భారతీయులతో పోలిస్తే ఈ ఏడాది పర్యాటకుల సంఖ్య ఒకటిన్నర రెట్లు పెరిగింది. వాణిజ్యం,వ్యాపార సంబంధిత కారణాలతో రష్యాలో పర్యటించడం ఎక్కువగ.ముఖ్యంగా సుదీర్ఘ సంబంధాల దృష్ట్యా భారత్ను కీలక మార్కెట్గా మాస్కో భావిస్తోంది.గతేడాది నుంచి రష్యా భారతీయులకు వీసా జారీమరింత సరళతరం చేసింది. భారతీయులు దరఖాస్తు చేసుకున్న నాలుగు రోజుల్లనే వీసా జారీ చేస్తోంది. సంఖ్యాపరంగా గతేడాది అత్యధిక వీసాలు పొందిన తొలి ఐదు దేశాల్ల భారత్ కూడా ఉంది. మొత్తంగా గతేడాది 9,600 భారతీయ పర్యాలకులకు వీసాలు జారీ అయ్యాయి. రష్యాకు వచ్చే విదేశీ పార్యటకుల్లో ఇది ఆరుశాతం. ఇక భారత్, రష్యా దేశాల మధ్య ఏడాది పొడవునా సమావేశాలు, పండుగలు, ప్రదర్శనలు, సదస్సులు జరుగుతూనేఉంటాయి. వాణిజ్య టూరిజంకు మాస్కో కేంద్రంగా మారుతోంది. వీటికితోడు భారతీయ వివాహాది శుభకార్యాలకు రష్యాలోని పలుప్రాంతాలనుఎంపిక చేసుకునేందుకు వీలుగా ఆకర్షించాలని యోచిస్తున్నట్లు రష్యా అధికారులు తెలిపారు. అతిథుల కోసం హోటల్ గదుల సంఖ్య 25 వేలకు పెంచే ప్రయత్నాలు చేస్తోంది.

# వికారాబాద్ మణప్పురం గోల్డ్ లోన్ దొంగ అరెస్ట్



వికారాబాద్ జిల్లా: వికారాబాద్ మనపురం గోల్డ్ లోన్ దొంగను పోలీసులు పట్టుకున్నారు. వికారాబాద్ మనపురం గోల్డ్లోన్ బ్రాంచ్ మేనేజర్ విశాల్నే బంగారాన్ని దోచినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఇవాళ( శుక్రవారం) మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. మనపురం గోల్డ్లోన్ వికారాబాద్ బ్రాంచ్లో కస్టమర్లు దాచిన బంగారు వస్తువులు కనిపించడం లేదని అడిట్ అధికారులు గుర్తించారు. వికారాబాద్ మనపురం గోల్డ్లోన్ బ్రాంచ్ మేనేజర్ విశాల్పై అనుమానంతో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విశాల్కు జలసాలతో పాటు ఆన్లైన్ గేమ్స్ ఆడటం అలవాటుగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బీదర్ జిల్లా అవురద్ తాలుకా అనంతపురం గ్రామానికి చెందిన విశాల్ 2023నుంచి వికారాబాద్ బ్రాంచ్ మేనేజర్గా విశాల్ పని చేస్తున్నాడు. వికారాబాద్ జిల్లా: వికారాబాద్ మణప్పురం గోల్డ్ లోన్ దొంగను పోలీసులు పట్టుకున్నారు. వికారాబాద్ మణప్పురం గోల్డ్లోన్ బ్రాంచ్ మేనేజర్ విశాల్నే బంగారాన్ని దోచేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఇవాళ( శుక్రవారం) మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. మణప్పురం గోల్డ్లోన్ వికారాబాద్ బ్రాంచ్లో కస్టమర్లు దాచిన బంగారు వస్తువులు కనిపించడం లేదని అడిట్ అధికారులు గుర్తించారు.వికారాబాద్ మణప్పురం గోల్డ్లోన్ బ్రాంచ్ మేనేజర్ విశాల్పై అనుమానంతో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విశాల్కు జలసాలతో పాటు ఆన్లైన్ గేమ్స్ ఆడటం అలవాటుగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బీదర్ జిల్లా అవురద్ తాలుకా అనంతపురం గ్రామానికి చెందిన విశాల్ 2023నుంచి వికారాబాద్ బ్రాంచ్ మేనేజర్గా విశాల్ పని చేస్తున్నాడు. వికారాబాద్ మణప్పురం గోల్డ్ లోన్ బ్రాంచ్లో తన బంధువులు... స్నేహితుల పేరుతో ఫేక్ ఐడిలు సృష్టించి లోన్ తీసుకున్నట్లుగా తన ఖాతాలోకి మేనేజర్ విశాల్ డబ్బు పంపుకున్నాడు. మొత్తం 63 ప్యాకెట్ల లోని గోల్డ్ దాదాపు రూ. 2కోట్ల 20లక్షల విలువైన గోల్డ్ను విశాల్ దొంగతనం చేశాడు. విశాల్ను అదుపులోకి తీసుకొని తన ఇంట్లో తనిఖీలు చేయగా 83గ్రాముల బంగారం, 10లక్షల నగదు స్వాధీనం చేసుకొని ప్రత్యేక టీం అదుపులోకి తీసుకుంది. కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని పోలీసులు స్పష్టం చేశారు. నిందితుడు విశాల్ను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.

# కాపర్ వైర్ దొంగలు అరెస్ట్..

**- పరారీలో ఉన్న రెండవ నిందితుడు బాలు- కాపర్ వైరు స్వాధీనం చేసుకున్న పోలీసులు**



జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని దుర్గా కాలనీలో ఉన్న రైల్వే శాఖకు చెందిన ఒక ప్రైవేటు కాంట్రాక్టర్ గోదాంలో నిల్వ ఉంచిన సుమారు నాలుగున్నర లక్షల విలువ చేసే కాపర్ వైర్ ను నవంబర్ 29వ తేదీన గోదాం సెట్టర్ తాళాలు పగల కొట్టి కాపర్ సుమారు 500 కేజీల వైరును దొంగిలించిన ఇద్దరు వ్యక్తులను జమ్మికుంట పోలీసులు చాకచక్యంగా 48 గంటల్లో పట్టుకోవడం జరిగిందని సిఐ తెలిపారు. బండావతి సందీప్ అనే వ్యక్తి మరో వ్యక్తి బాలుతో కలిసి నవంబర్ 29న సుమారు రూ.5 లక్షల విలువచేసే కాపరు వైరును దొంగతనం చేసి కీసర మండలం నాగారం గ్రామానికి చెందిన హేమ కనకయ్య అనే వ్యక్తికి విక్రయించారు. కనుకయ్యను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లా దేవరకొండ గ్రామానికి చెందిన బాలును త్వరలో పట్టుకుంటామని చెప్పారు. దొంగతనం జరిగినట్లు గోడౌన్ ఇంచార్జ్ జగదీష్ దాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపి సీసీ కెమెరాలు ఆధారంగా దర్యాప్తు చేసి దొంగలను పట్టుకున్నట్లు సిఐ తెలిపారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తులను చాకచక్యంగా పట్టుకొని కేసును చేదించిన జమ్మికుంట పట్టణ ఎస్ఐ ఆరోగ్యం ,హెడ్ కానిస్టేబుల్ మోహన్, సదయ్య, సంపత్ లతోపాటు కానిస్టేబుల్ వేణు మిగతా సిబ్బందిని సిఐ అభినందించారు.

# మహిళల భద్రతపై, ఆన్లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన షీ టీం

మంథని: మహిళల భద్రతపై, ఆన్లైన్ మోసాలపై, ఆంటీ డ్రగ్స్ పై పాఠశాల విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. బుధవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించింది. షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని




అన్నారు. మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది సురేష్ హెడ్ మాస్టర్ జఫ్ఫార్ హుస్సేన్, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ పార్టీల మధ్య పొసగట్లేదా..?

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్లో ఓల్డ్సిటీ పరిధిని తన సొంతం చేసుకున్న ఎంఐఎం? ఎవరు అధికారంలో ఉంటే వారివైపు వాలిపోతుందన్న అపవాదును మోస్తోంది. అందుకు అనుగుణంగానే రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు కనిపిస్తున్నాయి. ఎంఐఎంను ఫ్రెండ్లీ పార్టీగా చెబుతోంది కాంగ్రెస్. అయితే, నాంపల్లిలో మాత్రం.. ఈ ఫ్రెండ్లీ పార్టీ మధ్య అస్సలు పొసగట్లేదు. స్థానిక ఎంఐఎం ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్? కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్? మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది.చాలా రాజకీయ పార్టీల్లో పనిచేసి, చివరకు కాంగ్రెస్లో ఫిక్సయిన ఫిరోజ్ఖాన్.. అక్కడ మొన్నటి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. గతంలో హైదరాబాద్ మేయర్గా పనిచేసిన మాజీద్ హుస్సేన్? మరోసారి నాంపల్లిలో ఎంఐఎం జెండా ఎగరేశారు. అప్పట్నుంచీ ఇద్దరు నేతలు ఉప్పునిప్పులా వ్యవహరిస్తున్నారు. ఇద్దరి మధ్య తగాదాలు.. గ్రేటర్లోనే కాదు, రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారాయి. అంశం ఏదైనా సరే.. బస్తీమే సవాల్ అంటూ.. కొట్టుకోడానికి ఎగబడిపోతున్నారు మాజీద్, ఫిరోజ్. రాజకీయంగా ఎదిగే ప్రయత్నం ఒకరిదైతే? సాధించిన గెలుపును సుస్థితం చేసుకోవాలన్న ప్రయత్నం ఇంకొకరిది. దీంతో, అక్కడ పొలిటికల్ పరిస్థితులు.. శాంతి భద్రతలకు విఘాతంగా మారి, పోలీసులకు తలనొప్పిగా మారాయి. నాంపల్లి అడ్డా నాదంటే, నాదంటూ ఈ ఇద్దరు నేతలు చేస్తున్న ఆధిపత్య యుద్ధం? ఇప్పుడు తీవ్ర సంచలనంగా మారింది. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేగా ఎవరున్నా ప్రభుత్వం చెప్పిందే ఫైనలంటూ ఆ మధ్య సీఎం రేవంత్రెడ్డి చేసిన వ్యాఖ్యలతో.. నాంపల్లి కాంగ్రెస్ నేతల్లో కొత్త ఉత్సాహం వచ్చింది. దీంతో, మజ్లిస్తో సమరానికి సై అంటున్నారు ఫిరోజ్. అటు, ఎంఐఎం ఎమ్మెల్యే మాజీద్ సైతం.. ఏమాత్రం తగ్గట్లేదు. ఈ ఇద్దరు నేతలకు.. హైదరాబాద్ కొత్వాల్ సీవీ ఆనంద్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చినా ఫర్వా నై అంటున్నారు.కొన్నాళ్ల క్రితం మజీద్ హుస్సేన్ తన అనుచరులతో కలిసి ఫిరోజ్ గాంధీ నగర్లోని సిసి రోడ్డుకు సంబంధించిన సివిల్ పనులను పరిశీలించేందుకు వెళ్లారు. అదే సమయంలో, కాంగ్రెస్ ఫిరోజ్ ఖాన్ కూడా తన అనుచరులతో అక్కడకు వచ్చారు. దీంతో ఇరు వర్గాల మధ్య మాటామాటా పెరిగి? ఒకరిపైకి ఒకరు దూసుకునేంత వరకూ వెళ్లింది. దీంతో, స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసులు ఇరువర్గాల కార్యకర్తలను చెదరగొట్టేందుకు లాఠీ చార్జ్ చేయాల్సొచ్చింది. ఈ అంశంలో, ఇరువురు నాయకులను పిలిచి మాట్లాడిన ఎస్ఎహ్ఓ కమిషనర్ ? ఇలాంటి రెచ్చగొట్టే చర్యల నుండి దూరంగా ఉండాలని కఠినంగా హెచ్చరించారు.ప్రొటోకాల్ రచ్చే వీరిద్దరి మధ్య జగడం ముదరడానికి కారణమని తెలుస్తోంది. ఎమ్మెల్యేగా తనకు హక్కుందని మాజీద్ హుస్సేన్ చెబుతుంటే? అధికార పార్టీ తరపున, ఎక్కడికైనా వచ్చే రైట్ తనకూ ఉందన్నది ఫిరోజ్ వాదన. ప్రస్తుతానికి, పోలీసుల హెచ్చరికలతో మెత్తబడ్డ ఇద్దరు నేతలు.. ముమ్ముందు ఎలా వ్యవహరిస్తారన్నది ఆసక్తి రేపుతోంది. నాంపల్లిలో ఎలాగైనా కాంగ్రెస్ జెండా ఎగరేయాలన్న కసితో ఉన్న ఫిరోజ్.. తనమాటే నెగ్గాలన్న పట్టుదలతో మాజీద్ హుస్సేన్.. వెరసి అంతర్గతంగా రగులుతున్న ఈ మంటలు ఇప్పట్లో చల్లారేలా కనిపించడం లేదు.

# స్వంత ఇంటి పథకంపై కోల్బెల్టు ఎమ్మెల్యేలు స్పందించాలి

**టిజిఎల్బికెఎస్(ఇఫ్టు)రాష్ట్ర కార్యదర్శి సాలిగామ మల్లేష్**

**ఎన్నికల హామీగా మారిన స్వంత ఇంటి పథకం**

**ఓట్లు వేయించుకున్నాకా మొహం చాటేస్తున్నారు**

**కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు స్పందించాలి**

గోదావరి ఖని: రాష్ట్రంలో గడిచిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేస్తామని నాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చి మరిచారని, దీనిపై కోల్బెల్టు ప్రాంత ఎమ్మెల్యేలు స్పందించాలని తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఇఫ్టు) రాష్ట్ర కార్యదర్శి సాలిగామ మల్లేష్ సూచించారు. ఈ మేరకు తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఇఫ్టు) ఆర్జి టు ఏరియా ప్రెసిడెంట్ గుర్రం రవి అధ్యక్షతన జరిగిన స్థానిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ఏ ఎన్నికలు వచ్చినా సింగరేణి కార్మికుడికి సొంత ఇంటి పథకం అమలు చేస్తామని కల్లి బొల్లి మాటలు చెబుతూ గద్దెనెక్కుతున్నారన్నారు. 40 సంవత్సరాలు సింగరేణి కోసం తన రక్త మాంసాలను ధారపోసి పదవి విరమణ అనంతరం వచ్చే డబ్బులన్ని తన ఇంటి నిర్మాణానికే ఖర్చు చేసుకొని, ఇక బ్రతికినన్ని రోజులు ఉత్త చేతులతో చాలీచాలని జీవితాలను గడుపుతున్నారన్నారు. అనేక దశాబ్దాలుగా సొంత ఇంటి పథకం హామీ ఇచ్చి లబ్ది పొందిన కేంద్ర ,రాష్ట్ర రాజకీయ పార్టీలు ఉన్నాయి, ట్రేడ్ యూనియన్లు ఉన్నాయన్నారు. కానీ గద్దనెక్కాక కనీసం ఆందోళనలకు పూనుకొని, యాజమాన్యంపై ఒత్తిడి తేవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కోల్బెల్టు ప్రాంత ఎమ్మెల్యేలు, మంత్రులు సింగరేణిలోని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలతోపాటు ఇతర సంఘాలు సైతం అటు యాజమాన్యం పైన, ఇటు రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చి సింగరేణి కార్మికుడికి సొంత ఇంటి పథకం అమలు చేపించే విధంగా ఐక్యవేదికగా ఏర్పడి ,ఉద్యమ కార్యాచరణకు పూనుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఈ రాజేందర్,బి తిరుపతి,బి రవి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నుంచి సేకరించిన భూముల్లో సిమెంట్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చెయ్యాలి

**--- యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి**

**--- గ్రామాల్లో బెల్ట్ షాపులను అరికట్టాలి**

**--- ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ సిపిఐ సుభాని డిమాండ్**

దాచేపల్లి: పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలో రైతుల దగ్గర తీసుకున్న భూముల్లో సిమెంట్ ఫ్యాక్టరీలు నిర్మించి యువతకు ఉపాధి కల్పించాలని ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ సిపిఐ సుభాని డిమాండ్ చేశారు. గురజాల నియోజకవర్గం ఏఐవైఎఫ్ నిర్మాణ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, రైతుల దగ్గర భూములు సేకరించి సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు సిమెంట్ ఫ్యాక్టరీలో ఏర్పాటు చేయలేదని, సిమెంట్ ఫ్యాక్టరీలో ఏర్పాటు చేస్తే స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలతో పాటు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. బ్రిటిష్ తెల్లదొరలను గడగడలాడించి తరిమికొట్టిన చరిత్ర ఆంధ్ర రాష్ట్ర యువజన సమాఖ్యకు ఉన్నదని, 1959 మే మూడో తేదీన ఆవిర్భవించిన అఖిల భారత యువజన సమాఖ్య 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించాలని ఉద్యమించి సాధించిన చరిత్ర ఏఐవైఎఫ్ ది అని కొనియాడారు. అవినీతి అంతం ఏఐవైఎఫ్ పంతం అనే నినాదంతో అవినీతి మీద ఉద్యమిస్తూన్న ఏకైక యువజన సంఘం ఏఐవైఎఫ్ అని అన్నారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ కోసం ఏఐవైఎఫ్ పోరాటం చేస్తున్నదని, దీనికోసం గత సంవత్సరం దేశంలోని యువతను కలుపుకొని ఢిల్లీ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలు విడుదల చేయకుండా, ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు కారు చౌకగా అమ్ముతున్నదనీ విమర్శించారు. మన రాష్ట్రంలో ఉన్నటువంటి విశాఖ ఉక్కు పరిశ్రమను కూడా ప్రైవేటు పరం చేయడానికి సిద్ధమైందని, ఆనాడు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం విద్యార్థులు ప్రాణత్యాగం చేశారని, లెఫ్ట్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు పదవి త్యాగం చేశారని, వారి త్యాగాన్ని స్మరించుకొని వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని వారు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా నూతన పరిశ్రమలను ప్రతి జిల్లాకు తీసుకువచ్చి యువతకు ఉపాధి చేకూరేలా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో మద్యం వ్యాపారులు సిండికేట్ అయ్యి ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో బెల్ట్ షాపులు ఏర్పాటు చేస్తున్నారని, దీని మీద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందిస్తూ బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపుతానని అంటున్నారే తప్ప, ఆయన చెప్పిన మాటలు కిందిస్థాయిలో గ్రామాల్లో అమలవ్వడం లేదని గ్రామానికి 10 నుంచి 15 బెల్ట్ షాపులు ఉంటున్నాయని అన్నారు. ఏఐవైఎఫ్ నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా చల్లా అశోక్, కార్యదర్శిగా ప్రత్తిపాటి వెంకట నాగరాజు, ఉపాధ్యక్షులుగా గన్నేపల్లి విజయ్, సహాయ కార్యదర్శిగా శ్రీపా సైదులు, కోశాధికారిగా కొల్లూరి నరసింహారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రత్తిపాటి వెంకట నాగరాజు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్,ఏరియా కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, కొమెర వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# 484 పంటవ్యర్థాల దగ్ధం కేసులు.. ఈ సీజన్‌లో ఇవే అత్యధికం

చండీగఢ్ : దీపావళి రోజున పంజాబ్‌లో 484 పంట వ్యర్థాల దగ్ధం ఘటనలు నమోదయ్యాయి. ఈ సీజన్‌లో అతిపెద్ద పెరుగుదల అని అధికారులు పేర్కొన్నారు. దీంతో శుక్రవారం ఉదయం పంజాబ్‌లోని పలు ప్రాంతాల్లో వాయు నాణ్యతా సూచీ (ఎక్యూఐ) 'చాలా పేలవమైన' కేటగిరీగా నమోదైంది. రాష్ట్రంలో సంగూర్‌లో అత్యధికంగా 89 పంటవ్యర్థాల దగ్ధం కేసులు నమోదయ్యాయి. ఫిరోజ్‌పూర్‌లో 65 కేసులు, ఫతేఘర్ సాహిబ్‌లో 36 కేసులు, తరన్ తరన్, కపుర్తలాల్లో 35 కేసులు రికార్డయ్యాయి. పటియాలాలో 33, అమృత్‌సర్‌లో 29, బఠిండాలో 28, గురుదాస్‌పూర్‌లో 20 కేసులు నమోదయ్యాయి. పంజాబ్‌లో మొత్తం పంటవ్యర్థాల దగ్ధం కేసులు 2,950కి చేరాయి. అక్టోబర్ రెండో వారం నుండి ఈ కేసుల్లో పెరుగుదల కనిపించిందని కాలుష్య నియంత్రణ మండలి నిపుణులు పేర్కొన్నారు. నవంబర్ 1, 15 మధ్య గోధుమ విత్తనాలను విత్తడానికి అనువైన సమయం



కావడంతో రైతులు పొలాలను సిద్ధం చేసుకుంటారు. దీంతో పంటవ్యర్థాల దగ్ధం కేసులు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరించారు.

# నాగార్జునసాగర్‌లో స్టార్ హోటల్ నిర్మిస్తాం : మంత్రి జూపల్లి

హైదరాబాద్ : నాగార్జునసాగర్, బుద్ధవనం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో స్టార్ హోటల్ నిర్మాణంతో పాటు, వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం అయన నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనం పరిసర ప్రాంతాలను శ్రీ రామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కమలేష్ డి.పాటిల్ (దాజి)తో కలిసి పరిశీలించారు. ముందుగా విజయ విహార్‌లో బుద్ధవనం లే-అవుట్, విజయ విహార్ లేఔట్లను పరిశీలించారు.మొత్తం 270 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న బుధవనంలో ఉన్న విశేషాలను రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, బుద్ధవనం కన్సల్టెంట్ శివనాగిరెడ్డి మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాగార్జునసాగర్, బుద్ధవనానికి ఆసియా ఖండంలోని పలు దేశాల నుంచి బౌద్ధులు ఇక్కడికి వస్తారన్నారు. ప్రత్యేకించి శ్రీలంక, ఇతర ఆసియా ఖండాల నుంచి ఎక్కువ మంది వస్తారని, వారికి అవసరమైన



సౌకర్యాలు, వసతులు కల్పించాల్సి ఉందని తెలిపారు. ఇందుకోసం నిర్మాణాలు చేపడుతామన్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములపై సర్వే నిర్వహించి వివరాలు సమర్పించాలని ఈ సందర్భంగా మంత్రి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌ను ఆదేశించారు.

# తన చట్టాలు వాటి అమలు పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా ఎస్పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి.. అదనపు ఎస్పి అడ్మిన్ ఎస్. మహేందర్..**

మెదక్: జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులకు నూతన చట్టాలు వాటి అమలు పై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భారతీయ న్యాయ సంహిత బి.ఎన్.ఎస్, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత బి ఎన్ ఎస్ ఎస్, భారతీయ సాక్ష్యా అధినియం-2023 పై జిల్లాలలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి ఇది వరకే శిక్షణ ఇచ్చామని జూలై ఒకటో తేదీ నుంచి దేశవ్యాప్తంగా భారతీయ న్యాయ సంహిత భారతీయ నాగరిక్ సురక్ష సంహిత భారతీయ సాక్ష్యా అధినియం-2023 చట్టాలు అమలులోకి వచ్చాయని అన్నారు. ప్రతీ పోలీస్ అధికారి, సిబ్బందికి కొత్త చట్టాలపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో శిక్షణా తరగతులు నిర్వహించామని తెలిపారు. కొత్త చట్టాలు అమలు జరిగిన వెంటనే ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో, శిక్షలలో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు ఈ కొత్త చట్టాలు వీలుగా ఉంటాయన్నారు. అధికారులు, సిబ్బంది కొత్త చట్టాలను నేర్చుకొని అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ. అడ్మిన్ ఎస్. మహేందర్ ,తూప్రాన్ డిఎస్పీ వెంకట రెడ్డి, మెదక్ డిఎస్పీ. ప్రసన్న కుమార్,ఎస్బీ సిఐ సందీప్ రెడ్డి, డీసీఆర్బీ సిఐ మధుసూదన్ గౌడ్, జిల్లా సిఐ లు జిల్లా ఎస్సైలు, ఐటీ కోర్ సిబ్బంది అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అరెస్ట్.. ఖాయమేనా...

హైదరాబాద్: తెలంగాణలో పొలిటికల్ బాంబులు ఈ దీపావళి ముగిసిన వెంటనే గట్టిగా పేలే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత రెండు రోజులుగా జరిగిన పరిణామాలు ప్రారంభమేనని రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో వేధింపులు ఉంటాయని పోరాటానికి అందరూ సిద్ధంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఖచ్చితమైన సమాచారం ఏదో లేకపోతే ఆయన అలా ట్వీట్ చేసి ఉండరని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. దీపావళి తర్వాత పెద్ద బాంబులు పేలుతాయని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ క్రమంలో ఆయన ఆషామాషీగా ఆ ప్రకటన చేయలేదని .. తెర వెనుక ఏదో జరుగుతోందని కేటీఆర్ ట్వీట్‌తో స్పష్టమయిందని అంచనాకు వస్తున్నారు. . ఏం పీక్కుంటారో పీక్కోవాలని అన్నారు. పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులు చేసి చాలా రోజులు అయిందని కనీసం అధికారికంగా ఒక్క ప్రకటన కూడా ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. తమను ఇబ్బంది ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు పెడితే తాము న్యాయపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. అది జరిగిన రెండు రోజులకే కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. తాజాగా మరికొన్ని పరిణామాలు చోటు చేసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న ముఖ్య నేతలు, ప్రస్తుత ప్రజాప్రతినిధులపై అరెస్ట్ వంటి కీలక చర్యలు తీసుకోవాలంటే గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఏపీలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు గవర్నర్ పర్మిషన్ తీసుకోలేదు. అందుకే ఈ అంశం రాజకీయంగా దుమారం రేగింది. సీబీఐ కోర్టు ఈ ప్రోటోకాల్ పాటించనందున చార్జిషీట్లను పరిగణనలోకి తీసుకోకుండా పెండింగ్ లో పెట్టింది. ఇప్పుడు అవినీతి కేసుల్లో గత తెలంగాణ ప్రభుత్వ పెద్దల్ని అరెస్టు చేయాలంటే గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందని ఇప్పటికే అనుమతుల ప్రక్రియ పూర్తయిందన్న ప్రచారాన్ని కాంగ్రెస్ నేతలు చేస్తున్నారు. ఏ కేసులో అరెస్టు చేస్తారు.. ఎవరిని అరెస్టు చేస్తారన్నది సస్పెన్స్‌గానే ఉంది. ఫార్ములా ఈ రేసు కోసం రూ. 55 కోట్లను నిర్వహణ సంస్థకు చెల్లించారు. ఇలా చెల్లించడానికి కనీస అనుమతులు లేవు. అంటే అనధికారికంగా చెల్లించారు. ఇది తీవ్రమైన నేరం. కేటీఆర్ మౌఖిక ఆదేశాల ద్వారానే చెల్లించామని బాధ్యుడైన సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ అంతర్గత విచారణ అధికారులకు వివరణ ఇచ్చారు. ఇప్పుడు ఈ కేసును ఏసీబీకి ఇచ్చారు. ఈ కేసు మాత్రమే ప్రత్యక్షంగా కనిపిస్తోంది. ఈ కేసును పరిగణనలోకి తీసుకుంటే.. కేటీఆర్ ను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయి. అయితే లీగల్ ప్రాసెస్ ప్రకారం ముందుగా నోటీసులు ఇవ్వడం .. విచారణకు పిలవడం వంటివి చేస్తారని అనుకుంటున్నారు. ఈ రూ. 55 కోట్లు పూర్తిగా అనధికారికంగా తరలించినవి కావడం.. సమర్థించుకోవడానికి లేని పరిస్థితి బీఆర్ఎస్‌కు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# చివరకు కాళేశ్వరం విచారణ

కరీంనగర్: తెలంగాణలో న్యాయవిచారణలు కీలక దశకు చేరుకుటున్నాయి. కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్‌కు కీలకమైన ఆధారాలు లభించాయని అన్ని వేళ్లు కేసీఆర్ వైపే చూపిస్తున్నాయన్న ప్రచారం ఊపందుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలక బాధ్యతలు నిర్వహించిన నల్లా వెంకటేశ్వర్లు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్యమైన ఫైళ్లను న్యాయ విచారణ కమిషన్ చైర్మెన్ జస్టిస్ పీసీ ఘోష్‌కు అందజేశారు. గతంలోనూ ఆయనను కమిషన్ పిలిచి ప్రశ్నించింది. ఇప్పుడు ఆయన ఒక్కటి కూడా దాచుకోకుండా పూర్తి వివరాలు ఇచ్చినట్లుగా చెప్పుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రతి నిర్ణయం కేసీఆర్‌దేనని ఇప్పటి వరకూ విచారణకు హాజరైన అధికారులు చెబుతూ వచ్చారు. నిర్ణయాలు, అధికారిక వ్యవహారాలు, ప్లానింగ్, డిజైనింగ్, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి అన్ని వివరాలనూ విచారణ కమిషన్ సేకరించింది. డీపీఆర్ అంశాలు కూడా కమిషన్‌కు చేరాయని భావిస్తున్నారు. డీపీఆర్‌ను అప్పటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆమోదించారని అధికారులు స్ప,?టం చేశారు. కాళేశ్వరం డిజైన్లనూ ఫైనల్ చేయాలని కేసీఆర్ ఆదేశించారని ఇందుకు సంబంధించి పలు సమావేశాలు, మినిట్స్‌కు సంబంధించిన ఫైళ్లు, మూడు బ్యారేజీల వివరాలను కమిషన్‌కు చేరినట్లుగా ప్రచారం జరుగుతోంది. విచారణ కమిషన్‌కు చేరిన ఫైళ్లలో ఉన్నతాధికారులు, కాళేశ్వరం బాధ్యతలు చూసిన సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఏఈలు తీసుకున్న నిర్ణయాలు ఉన్నాయి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వైఫల్యానికి రకరకాల కారణాలు ఉన్నాయనీ, అందులో బ్లాకులు కుంగడానికి, సీపేజీలు రావడానికి పిల్లర్ల కింద ఇసుక కదిలిపోవడమే కారణమని ఇప్పటికే నివేదికలు ఇచ్చారు. పీసీ ఘోష్ కమిషన్ అధికారుల స్థాయిలో క్రాస్ ఎగ్జామినేషన్ కూడా చేస్తున్నారు. దీంతో అధికారులు ఒక్కటి కూడా దాచడానికి అవకాశం లేకుండా పోతోంది. ఆ ప్రాజెక్టు వ్యవహారంలో జరిగింది మొత్తం విచారణ కమిషన్‌కు వెల్లడించారని చెబుతున్నారు.అధికారుల స్థాయిలో విచారణ దాదాపుగా పూర్తి కావడంతో తదుపరి విచారణకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులను పిలిచే అవకాశం ఉందని జలసౌధలో ప్రచారం జరుగుతోంది. అధికారుల వాంగ్మూలాలు అన్ని మాజీ సీఎం కేసీఆర్, మాజీ సాగునీటి శాఖ మంత్రి టి.హరీశ్‌రావును బుక్ చేసేలా ఉన్నాయి. ప్రాజెక్టు వైఫల్యానికి కారకులను తేల్చే క్రమంలో ఎవరినైనా పిలుస్తామనీ, విచారణకు రాకపోతే అప్పటి పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకుం టామని గతంలో జస్టిస్ ఘోష్ చెబుతున్నారు. ఎన్డీఎస్ఏ, పోలీస్ విజిలెన్స్ నివేదికల ఆధారంగా కమిషన్ విచారణ చేస్తారు. రాజకీయ నేతలకు నోటీసులు ఇస్తే ఈ కేసు సంచలనం అవుతుంది.

# నల్గొండలో పాత, కొత్త వార్

నల్గొండ: రాజకీయ చైతన్యానికి మిర్యాలగూడ మారుపేరుగా ఉంది. అసెంబ్లీ, లోక్‌సభ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించిన కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. పార్టీ ఫిరాయింపులతో ఒక్కసారిగా రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. దీంతో కాంగ్రెస్ లో పాత, కొత్త అనే నినాదంతో నాయకులు ఎవరికి వారే యమునా తీరేగా వ్యవహరిస్తున్నారట. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే బీఎల్ఆర్ నియోజకవర్గం లో పట్టు కోసం తనదైన పొలిటికల్ స్కెచ్ వేస్తున్నారట. తనకు వ్యతిరేకంగా పనిచేసి ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరిన నాయకులను అణచివేసే పనిలో రాజకీయ చక్రం తిప్పుతున్నారట. పార్టీని గాడిలో పెట్టేందుకు ఎమ్మెల్యే బీఎల్ఆర్ డిఫరెంట్ పొలిటికల్ స్ట్రాటజీతో ముందుకు వెళ్తున్నారట. మిర్యాలగూడ నియోజక వర్గానికి ఆయువు పట్టుగా ఉన్న మిర్యాలగూడ పట్టణంపై ఆధిపత్యానికి కాంగ్రెస్‌లో కోల్డ్ వార్ నడుస్తుం దట. మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ బీఆర్ఎస్ నుంచి గెలుపొందగా..ప్రస్తుత ఎమ్మెల్యే బీఎల్ఆర్ అప్పుడు కాంగ్రెస్ కౌన్సిలర్‌గా గెలిచి కౌన్సిల్ సభ్యుడిగా ఉన్నారు. ఆ సమయంలో ఇద్దరు మధ్య తీవ్ర స్థాయిలో రాజకీయ యుద్ధం కొనసాగింది.పార్లమెంట్ ఎన్నికల సమయంలో చైర్మన్ భార్గవ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకు న్నారు. భార్గవ్ చేరికను ముందు నుంచే వ్యతిరేకించిన ఎమ్మెల్యే బీఎల్ఆర్ అనుచరులతోపాటు మిర్యాలగూడకు చెందిన డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ కూడా వ్యతిరేకించారు. పార్టీ పెద్దల సూచన ల మేరకు ఒకే చెప్పాల్సి వచ్చింది.ఇక అప్పటి నుంచే మిర్యాల గూడ కాంగ్రెస్ లో కోల్డ్ వార్ మొదలైందట. కౌన్సిలర్‌గా ఉన్న బీఎల్ఆర్ ఎమ్మెల్యేగా ఎన్నికవడంతో తనకు వ్యతిరేకంగా ఉన్న చైర్మన్‌ను రాజకీయంగా ఇబ్బందులు పెట్టే ప్రయత్నాల్లో ఉన్నారట. పదేళ్లు మున్సిపాలిటీపై ఏకఛత్రాధిపత్యం సాగించిన ఛైర్మన్‌ను ఇప్పుడు నామమాత్రపు ప్రజాప్రతినిధిగా మారిపోయారట. మున్సిపల్ సిబ్బంది, అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఎమ్మెల్యే నిర్వహిస్తున్నారట. మున్సిపల్ సిబ్బందితోపాటు అధికారులు వద్ద ఆయన మాట చెల్లుబాటు కాకుండా ఎమ్మెల్యే కట్టడి చేశారట. అంతా తన కనుసన్నల్లోనే నడువాలని ఎమ్మెల్యే హుకుం జారీ చేశారట.మరోవైపు మున్సిపల్ ప్రథమ పౌరుడు అయిన చైర్మన్ భార్గవ్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే వర్గీయులు ఆహ్వానిం చడం లేదట. ఇటీవల మిర్యాలగూడ పట్టణంలోని వై జంక్షన్ వద్ద రూ.150 కోట్లతో నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ల బ్రిడ్జి శంకుస్థాపనకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరు కాగా.. ఆ వేదికపై ఉన్న ఫ్లెక్సీలో ఛైర్మన్ ఫొటోను ప్రత్యేకంగా ఓ బాక్స్‌లో వేసి అతికించినట్లు ఉందట. ఈ పరిణామాలన్నింటితో ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ మధ్య గ్యాప్ మరింత పెరిగిందట. ఒకే దెబ్బకు సొంత పార్టీ నేతలు.. వారితో అంటగా గుతున్న ఇతర పార్టీల నేతలను టార్గెట్ చేశారట. తన స్కెచ్ లో భాగంగానే దామరచర్ల లో జరిగిన భూ దందాలు, ఆక్రమణలపై ఎమ్మెల్యే దృష్టి పెట్టారట. అక్రమాలకు పాల్పడ్డారంటూ సొంత పార్టీ నేతలతో పాటు ప్రతిపక్ష పార్టీల నేతలకు కూడా నోటీసులు పంపించారట. నోటీసులతోనే సరిపెట్టకుండా యాక్షన్ కు కూడా అధికారులను సిద్ధం చేస్తున్నారట. బీఆర్ఎస్ హయాంలో బినామీ పేర్లతో భూ అక్రమాలకు పాల్పడిన రెండు పార్టీల నేతలకు అధికారులు నోటీసులు పంపిస్తున్నారట. దీంతో సొంత పార్టీ నేతలతో పాటు ప్రతిపక్ష పార్టీ నేతలకు కూడా భయం పట్టుకుందట. ఎమ్మెల్యే తన డిఫరెంట్ స్ట్రాటజీతో సొంత పార్టీ నేతలతో పాటు బయటి పార్టీ నేతలను కూడా ఒకే దెబ్బకు సెట్ రైట్ చేయాలని ఎమ్మెల్యే భావిస్తున్నారట. మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీని గాడిలో పెట్టేందుకు ఎమ్మెల్యే డిఫరెంట్ గా నరుకు వస్తున్నారట. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యేకు సహకరించని కొందరు కాంగ్రెస్ నేతలు.. ఇప్పటికే అసంతృప్తితోనే ఉన్నారట. కాంగ్రెస్ అగ్రనేతల సహకారంతో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా గ్రూప్ కట్టాలని భావించిన కొందరికి నిరాశ ఎదురైందట. పెద్దల సహకారం లేకపోవడంతో అసమ్మతి నేతలు సైలెంట్ అవుతున్నారట. ఎమ్మెల్యే బిఎల్ఆర్ తనదైన మార్క్ రాజకీయంతో పట్టు సాధించే పనిలో పడ్డారట. ఇప్పటివరకు నియోజకవర్గానికి పెద్ద దిక్కుగా ఉన్న సీనియర్ నేత జానారెడ్డి మిర్యాలగూడ కాంగ్రెస్ లో చోటు చేసుకుంటున్న పరిణామాలన్నింటిని గమనిస్తున్నారట.

# ఫామ్ హౌస్ సవాళ్లు

హైదరాబాద్: జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారం కొత్త మలుపు తిరుగుతోంది. దీనిపై అధికార కాంగ్రెస్-విపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. ఈ విషయంలో బీఆర్ఎస్ నేతలు విసిరిన సవాల్‌ను స్వీకరించారు కాంగ్రెస్ నేతలు బల్మూరి వెంకట్, ఎంపీ అనిల్‌కుమార్. బీఆర్ఎస్ నేతలు మాత్రం ఎందుకు సైలెంట్ అయ్యారనే చర్చ జోరుగా సాగుతోంది.బీఆర్ఎస్ ఎత్తులు బూమరాంగ్ అవుతున్నాయి. చేసిన సవాళ్లను ఆ పార్టీ నేతలు స్వీకరించలేకపోతున్నారు. వాటికి మసి పూసే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ నేత విసిరిన సవాల్ ప్రకారం.. డ్రగ్స్ టెస్ట్ చేయించుకున్నారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్.హైదర్‌గూడ అపోలో ఆసుపత్రికి వెళ్లి డ్రగ్స్ టెస్ట్ చేయించుకున్నారు కాంగ్రెస్ నేతలిద్దరు. అనంతరం నోరు విప్పారు బల్మూరి వెంకట్. రాజకీయాల్లో బాధ్యతమైన పదవుల్లో ఉన్న బీఆర్ఎస్ నేతలు ఇప్పటి వరకు డ్రగ్స్ టెస్ట్ చేయించుకోలేదన్నారు. బీఆర్ఎస్ నేత చెప్పినట్టుగానే గతరాత్రి ఏఐజీ ఆసుపత్రికి వెళ్లామన్నారు. బీఆర్ఎస్ నేతలెవ్వరూ రాలేద న్నారు. నాలుగు రోజుల వ్యవధిలో డ్రగ్స్ తీసుకున్నారేమో, అందుకే టెస్టుకు రావడానికి భయపడ్డారని చెప్పారు. ఆరోపణలపై తాము నిరూపిం చుకున్నామని, కేటీఆర్‌కు ఆ బాధ్యత లేదన్నారు. డ్రగ్స్ నివారించాలని రేవంత్ సర్కార్ భావిస్తోందని, బీఆర్ఎస్ నేతలు డ్రగ్స్ కల్చర్‌ని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. దీన్ని తాము ఖండిస్తున్నామన్నారు ఎమ్మెల్సీ వెంకట్. మరోవైపు బల్మూరి వెంకట్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి రియాక్ట్ అయ్యా రు. ఎవరికీ చెప్పకుండా ఆసుపత్రికి వచ్చి.. తాము రాలేదని నిందలు వేయడం సరి కాదన్నారు. మీడియాకు చెప్పి మాకు సమాచారం ఇస్తే పార్టీ ఎమ్మెల్యేలంతా ఏఐజీ ఆసుపత్రి ముందు ఉండేవాళ్ళమ న్నారు. మీడియా ముఖంగా సవాల్ చేసి, దొంగ చాటుగా ఆసుపత్రికి ఎందుకొచ్చావని ప్రశ్నించారాయన.డేట్, టైం, ప్లేస్ ఎక్కడైనా మేం సిద్ధమేనన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా అక్కడికి వస్తామన్నారు. డ్రగ్స్ టెస్ట్ వ్యవహారంలో నేతలు మరోసారిఅడ్డంగా బుక్కయ్యారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**